# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ | సంపుటి 02, | సంచిక 219, | పేజీలు -06 | శనివారం - 19 - జూలై - 2025 | వెల రూ.2/-


## టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా



- ఇటీవల అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియామకం
- టీడీపీ ప్రాథమిక సభ్యతం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా
- దివంగత సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో కొనసాగిన సీనియర్ నేత
- విజయనగరం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం
- కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు



## నిమిష ప్రియ కేసు.. చర్చల కోసం యెమెన్‌కు వెళ్లడంపై కేంద్రం అనుమతి తీసుకోవాలన్న సుప్రీంకోర్టు

బాధిత కుటుంబంతో మాట్లాడేందుకు యెమెన్‌కు వెళ్లడానికి అనుమతి కోరిన బృందం

తమ వైపు నుంచి చర్యలు చేపడుతున్నామన్న కేంద్రం

కేంద్రం స్పందనపై సుప్రీంకోర్టు సంతృప్తి

## అక్కున చేర్చుకున్న పాలమూరుకు
# కేసీఆర్ చేసిందేమిటి?

### పాలమూరులో ప్రాజెక్టులకు డిసెంబర్‌లో భూములు సేకరిస్తాం

రెండేళ్లలో ప్రాజెక్ట్‌లు పూర్తి చేసి చూపిస్తాం"

కృష్ణా జలాలు పొలాల్లో పారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నారు

పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరుకు ఎందుకు న్యాయం చేయలేదు

"రెండేళ్లు కాలేదు అప్పుడే దిగిపో.. దిగిపో అంటున్నారు

కరీంనగర్ నుంచి పారిపోయిన కేసీఆర్ ఆదరిస్తే సున్నం పెట్టారు




నాగర్ కర్నూల్: కృష్ణా జలాలు పొలాల్లో పారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నారంటూ రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరుకు ఎందుకు న్యాయం చేయలేదంటూ ప్రశ్నించారు. పాలమూరులో ప్రాజెక్టులకు డిసెంబర్‌లో భూములు సేకరిస్తాం. రెండేళ్లలో ప్రాజెక్ట్‌లు పూర్తి చేసి చూపిస్తాం" అని రేవంత్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండలం జటప్రోల్‌లో రూ.150 కోట్లతో 22 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామంలోని పురాతన మదనగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన, ఆ తర్వాత భారీ బహిరంగ సభ ప్రసంగించారు. సభలో ఇందిరా మహిళాశక్తి కింద స్వయం సహాయక బృందాల మహిళలకు వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "రెండేళ్లు కాలేదు అప్పుడే దిగిపో.. దిగిపో అంటున్నారు. పాలమూరు అంటే కేసీఆర్ కుటుంబానికి చిన్నచూపు. కరీంనగర్ నుంచి పారిపోయిన కేసీఆర్ ఆదరిస్తే సున్నం పెట్టారు. వాల్మికీలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామన్న కేసీఆర్ ఎందుకు చేయలేదు?. చెప్పులు కుట్టమని, గొర్రెలు పెంచమని చేపలు పట్టమని చెప్పారు. ఆయన బిడ్డలే రాజ్యాలు ఏలాలా? పాలమూరు బిడ్డలకు పదవులు వద్దా?. మాదిగ కులాల వర్గీకరణ చేసినందుకు కేసీఆర్‌కు కడుపుమంటగా ఉంది. 25 వేల కోట్లు ఖర్చు పెడితే పాలమూరు ప్రాజెక్ట్‌లు పూర్తయ్యేవి. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది" అంటూ రేవంత్ విమర్శలు గుప్పించారు.

## నోట్ల కట్టల వ్యవహారం.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన జస్టిస్ యశ్వంత్ వర్మ

- మార్చి 14న జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం



- స్టోర్ రూంలో మంటలు ఆర్పుతుండగా పెద్ద మొత్తంలో కాలిన నగదును గుర్తించిన అగ్నిమాపక శాఖ
- జస్టిస్ వర్మపై ఆరోపణలు నిజమేనని తేల్చిన కమిటీ



## ఇది రూ. 3,200 కోట్ల స్కామ్ మాత్రమే కాదు... 30 వేల ప్రాణాలు బలిగొన్న స్కామ్: సోమిరెడ్డి

- ఏపీ లిక్కర్ స్కామ్ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందన్న సోమిరెడ్డి
- లిక్కర్ స్కామ్ పై ఈడీ విచారణ జరిపాలని డిమాండ్

## లోకేష్ తో భేటీ వెనుక, అసలు విషయం చెప్పిన కేటీఆర్..!!

గోదావరి జలాలను ఏపీకి అప్పగించాలని చూస్తే

### మరో పోరా టం తప్పదు

బనకచర్ల పై చంద్రబాబు ప్రతిపాదనల కు రేవంత్ ఆమోదం తెలిపారు

ఏపీ మంత్రి ఒక విధంగా.. రేవంత్ మరో విధంగా స్పందించటం ఏంటి



హైదరాబాద్: మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. కొద్ది రోజులుగా కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్న ఏపీ మంత్రి కేటీఆర్ తో తన సమావేశం పైన క్లారిటీ ఇచ్చారు. బనకచర్ల పై చంద్రబాబు ప్రతిపాదనల కు రేవంత్ ఆమోదం తెలిపారని ఆరోపించారు. ఏపీ మంత్రి ఒక విధంగా.. రేవంత్ మరో విధంగా స్పందించటం ఏంటని ప్రశ్నించారు. గోదావరి జలాలను ఏపీకి అప్పగించాలని చూస్తే మరో పోరా టం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.



## నాపై నీచమైన వ్యాఖ్యలు చేసిన భానుపై చర్యలు తీసుకోండి: రోజా

- రూ. 2 వేలు ఇస్తే ఏమైనా చేసేదని భాను అన్నారన్న రోజా వ్యాంప్ కు ఎక్కువ అని నీచంగా మాట్లాడారని ఆవేదన
- చర్యలు తీసుకోవాలంటూ మహిళా కమిషన్ కు ఫిర్యాదు

## భూసేకరణకు రూ.5,300 కోట్లు!

### అమరావతి ఓఆర్ఆర్ పనుల్లో వేగం..




అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు భూసేకరణపై ఎన్‌హెచ్ఏఐ కసరత్తు

140 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం

భూసేకరణ, అటవీ భూముల కోసం రూ.5,300 కోట్ల భారీ వ్యయం అంచనా

ఐదు జిల్లాల్లో 3,400 హెక్టార్ల భూమి, 250 హెక్టార్ల అటవీ భూమి అవసరం

189 కి.మీ. ప్రాజెక్టును 8 నుంచి 10 ప్యాకేజీలుగా చేపట్టే యోచన

కృష్ణా నదిపై రెండు భారీ వంతెనల నిర్మాణానికి ప్రణాళిక

## రెండ్రోజుల్లో అమరావతి
# గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్

- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వెల్లడి
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలని పిలుపు




అమరావతి: హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు




ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం నాడు అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని, ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు,

మిగతా.. 2లో



## హైడ్రా అంటే డెమాలిషన్ కాదు డెవలప్‌మెంట్

పేదలు కాదు.. పెద్దలు కూడా హైడ్రా టార్గెట్: రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

ప్రభుత్వ స్థలాలను కాపాడటమే లక్ష్యంగా హైడ్రా ముందుకు సాగుతోంది

'చెరువులను కాపాడాలనే ఉద్దేశ్యంతో మొదట్లో మేము చాలా అగ్రెసీవ్ గా వెళ్ళాం

భావితరాలకు భవిష్యత్తు ఇవ్వడం కోసం హైడ్రా పని చేస్తుంది

సీఎం ఆదేశాలతో సామజిక కోణంలో చూసి పేదల ఇళ్లు కూల్చడం లేదు

## సీఎం రేవంత్ పేరిట డీప్‌ఫేక్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

రేవంత్‌రెడ్డి 'క్వాంటం ఏఐ' వెబ్‌సైట్‌ను ప్రమోట్ చేస్తున్నట్టుగా వీడియో సృష్టి



అది ఫేక్ వీడియో అని నిర్ధారించిన ఫ్యాక్ట్‌చెక్ తెలంగాణ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



## చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?: జగ్గారెడ్డి

- చంద్రబాబు, రేవంత్ రెండు రాష్ట్రాలు ముఖ్యమంత్రులన్న జగ్గారెడ్డి
- ఇద్దరూ ఢిల్లీలో ఏం మాట్లాడారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా అని ప్రశ్న

## సీఎం రేవంత్ పేరిట డీప్‌ఫేక్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



హైదరాబాద్: రూ.21,000 పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు రూ.2 లక్షలు సంపాదిస్తారు. మీరు దీన్ని నమ్మి పెట్టుబడి పెట్టండి ' అని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నట్టుగా ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఢిల్లీలో ఒక న్యూస్ చానల్‌కు రేవంత్‌రెడ్డి ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూ వీడియోను వినియోగించి ఏఐతో ఒక డీప్‌ఫేక్ వీడియోను సృష్టించారు సైబర్ నేరగాళ్లు. రేవంత్ రెడ్డి క్వాంటం ఏఐ అనే వెబ్‌సైట్‌ను ప్రమోట్ చేస్తున్నట్టుగా కనిపించే నకిలీ ఏఐ%-%జనరేటెడ్ వీడియోను నమ్మవద్దని సీఎం కార్యాలయ అధికారులు సూచించారు. ఈ మేరకు గురువారం ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ఫ్యాక్ట్ చెక్ తెలంగాణ సైతం ఈ వీడియో డీప్‌ఫేక్ అని, దాని నమ్మి మోసపోవద్దని సూచించింది. రేవంత్ రెడ్డి ఎప్పుడూ అలాంటి ప్రకటన చేయలేదు. అసలు క్వాంటం ఏఐని భారత ప్రభుత్వం ప్రారంభించలేదని, ప్రముఖుల వీడియోలను నకిలీవి సృష్టించి మోసాలకు పాల్పడుతున్నట్టు తెలిపారు. ఇలాంటి వీడియోల నుంచి సురక్షితంగా ఉండాలని సూచించారు. ఇలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఊదరగొట్టే ప్రకటనలు నమ్మవద్దని, అటువంటి వెబ్‌సైట్లలో వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ సమాచారాన్ని ఎప్పుడూ షేర్ చేయవద్దని సూచించారు. ప్రభుత్వం పెట్టే ఏవైనా ఆర్థిక పథకాలను గురించి ధృవీకరించుకోవడానికి అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. ఇలాంటి మోసాలను గుర్తిస్తే వెంటనే కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?: జగ్గారెడ్డి



హైదరాబాద్: చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.... ఇద్దరూ కూర్చొని ఇరు రాష్ట్రాల సమస్యలపై చర్చించుకుంటే తప్పేముందని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ది ఫామ్ హౌస్ పాలన అని.... రేవంత్ రెడ్డిది ప్రజాపాలన అని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసమే రేవంత్ రెడ్డి, మంత్రులు ఢిల్లీకి వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు, రేవంత్ ఢిల్లీలో ఏం మాట్లాడుకున్నారో బీఆర్ఎస్ నేతలకు కనిపించిందా? కళ్లు దొబ్బాయా? అని ప్రశ్నించారు. బాకాబమ్మర్లుది పనికిమాలిన ఏడుపు అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పట్ల బీఆర్ఎస్ నేతలకు బాధ్యత లేదని విమర్శించారు. మీరు ఫాంహౌస్ లో ఉంటున్నారని... మమ్మల్ని కూడా ఫాంహౌస్ లోనే పడుకోమంటారా? అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని జగ్గారెడ్డి అన్నారు. పదేళ్లు రాజభోగం అనుభవించి పదవి పోయేసరికి షాక్ లో ఉన్నారని అన్నారు. కేటీఆర్ కు పదవి లేదనే బాధ ఓవైపు, చెల్లెలి స్ట్రోక్ మరోవైపు ఉందని చెప్పారు.

## నిమిష ప్రియ కేసు.. చర్చల కోసం యెమెన్‌కు వెళ్లడంపై కేంద్రం అనుమతి తీసుకోవాలన్న సుప్రీంకోర్టు

అమరావతి: యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో, బాధితుని కుటుంబంతో మాట్లాడేందుకు యెమెన్‌కు వెళ్ళడానికి అనుమతి కోరుతూ ఆమె తరఫు న్యాయవాదుల బృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ విషయంపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుమతి పొందాలని సూచించింది. నిమిష ప్రియ కేసును సుప్రీంకోర్టు తాజాగా మరోసారి విచారించింది. ఈ సందర్భంగా, నిమిష ప్రియకు విధించిన మరణశిక్షను యెమెన్ తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చింది. ఈ కేసులో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి కోర్టుకు తెలియజేశారు. నిమిష ప్రియ క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ప్రభుత్వం కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నిమిష ప్రియ కేసులో కేంద్ర ప్రభుత్వం స్పందన పట్ల సుప్రీంకోర్టు సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కేసులో కేంద్రం సాధ్యమైనంత వరకు ప్రయత్నాలు చేస్తోందని పేర్కొంది. విచారణ సందర్భంగా, నిమిష ప్రియ తరఫు న్యాయవాదుల బృందం ఒక అభ్యర్థనను కోర్టుకు సమర్పించింది. బాధితుని కుటుంబంతో సంప్రదింపులు జరిపేందుకు యెమెన్‌కు వెళ్ళడానికి అనుమతి ఇవ్వాలని కోరింది. ప్రస్తుతం యెమెన్‌కు వెళ్లడానికి ఆంక్షలు ఉన్నందున, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు తెలిపింది. అనంతరం కేసు తదుపరి విచారణను ఆగస్టు 14కు వాయిదా వేసింది.

## నోట్ల కట్టల వ్యవహారం.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన జస్టిస్ యశ్వంత్ వర్మ

ఢిల్లీ: ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో పెద్ద మొత్తంలో కాలిన నగదు కనుగొన్న కుంభకోణంలో అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనను న్యాయమూర్తి పదవి నుంచి తొలగించేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించిన నేపథ్యంలో శుక్రవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ వర్మపై మహాభియోగ చర్యను ప్రారంభించాలని గత సీజేఐ సంజీవ్ ఖన్నా మే 8న చేసిన సిఫారసును రద్దు చేయాలని ఆ పిటిషన్‌లో కోరారు. ఈ సిఫారసు తన హక్కులను పూర్తిగా ఉల్లంఘించేలా ఉందని ఆయన వాదించారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది, అయితే ఆయనకు ఎటువంటి న్యాయపరమైన పనులు కేటాయించలేదు. మార్చి 14న జస్టిస్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు, స్టోర్‌రూమ్‌లో అగ్నిమాపక సిబ్బంది భారీ మొత్తంలో కాలిన నగదును కనుగొన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఇది అవినీతి ఆరోపణలకు దారితీసింది. ఈ ఘటన తర్వాత అప్పటి సీజేఐ సంజీవ్ ఖన్నా ఈ ఆరోపణల నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన అంతర్గత దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో పంజాబ్, హర్యానా హైకోర్టు చీఫ్ జస్టిస్ షీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీ.ఎస్. సంధవాలియా, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ అను శివరామన్ ఉన్నారు. ఈ దర్యాప్తు కమిటీ తన నివేదికను గత నెలలో సమర్పించింది. జస్టిస్ వర్మ ఇంటిలో డబ్బులు బయటపడిన విషయం వాస్తవమేనని ధ్రువీకరించింది. డబ్బు బయటపడిన స్టోర్ రూం నియంత్రణ ప్రత్యక్షంగా, పరోక్షంగా జస్టిస్ వర్మ, ఆయన కుటుంబ సభ్యుల ఆధీనంలోనే ఉందని పేర్కొంది. ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలు కూడా ఉన్నట్టు తెలిపింది. ఈ నివేదికను అప్పటి సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపారు. జస్టిస్ వర్మను తొలగించేందుకు మహాభియోగ చర్యను ప్రారంభించాలని సిఫారసు చేశారు. ఈ ఆరోపణలను జస్టిస్ వర్మ తిరస్కరించారు. నగదు కనుగొన్న గది అందరికీ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. "ఈ నగదును మేము దాచిపెట్టామని లేదా నిల్వ చేశామని సూచించడం పూర్తిగా అసంబద్ధం" అని వాదించారు. తనను బలిపశువుగా చేసే కుట్ర జరిగిందని కూడా ఆయన ఆరోపించారు. ఈ వివాదం రాజకీయ రంగు పులుముకుంది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇటీవల ప్రతిపక్ష పార్టీలతో మహాభియోగ చర్యకు మద్దతు కోరేందుకు సంప్రదింపులు జరిపారు. ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే రాబోయే వర్షాకాల సమావేశాల్లో మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే జస్టిస్ వర్మ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## ఇది రూ. 3,200 కోట్ల స్కామ్ మాత్రమే కాదు... 30 వేల ప్రాణాలు బలిగొన్న స్కామ్: సోమిరెడ్డి

అమరావతి: వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఇది కేవలం రూ. 3,200 కోట్ల స్కామ్ కాదని... 30 వేల మంది ప్రాణాలు బలిగొన్న స్కామ్ అని చెప్పారు. ఈ స్కామ్ ను దేశ సరిహద్దులు దాటించిన వైసీపీ నేతలకు స్వర్ణ పతకాలు ఇవ్వాలని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు, కాళేశ్వరం ప్రాజెక్టులపై ఈడీ విచారణ జరుగుతోందని... ఏపీలో జరిగిన భారీ లిక్కర్ స్కామ్ పై కూడా ఈడీ విచారణ జరపాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు. రూ. 50 కోట్లు పెట్టి కుక్క పిల్లను కొన్నానని ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు పెడితే... అది ఫేక్ అని కూడా తెలుసుకోకుండానే ఈడీ స్పందించిందని... ఏపీ లిక్కర్ స్కామ్ పై కూడా ఈడీ అదే విధంగా స్పందించాలని కోరారు. పహల్గామ్ టెర్రరిస్టులపై ప్రధాని మోదీ తీసుకున్న చర్యలు చూశామని... అదే విధంగా ఆర్థిక ఉగ్రవాదులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు.

## నాపై నీచమైన వ్యాఖ్యలు చేసిన భానుపై చర్యలు తీసుకోండి: రోజా

అమరావతి: నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ పై మాజీ మంత్రి రోజా జాతీయ మహిళా కమిషన్ కు, ఏపీ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. రూ. 2 వేలు ఇస్తే రోజా ఏ పనైనా చేసేదని... అలాంటి రోజా ఇప్పుడు రూ. 2 వేల కోట్లు సంపాదించిందని తన గురించి భాను ప్రకాశ్ చులకనగా మాట్లాడారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. తనను వ్యాంప్ కు ఎక్కువ... హీరోయిన్ కు తక్కువని నీచమైన వ్యాఖ్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ గురించి ఎవరైనా ఇంత నీచంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడిన భాను ప్రకాశ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలపై గొంతెత్తినందుకు గాలి భాను తనను దుర్భాషలాడుతూ బాధ పెట్టారని రోజా అన్నారు. ఇది కేవలం తనకు మాత్రమే జరిగిన అవమానం కాదని... అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించేందుకు ధైర్యం చేసిన ప్రతి మహిళపై జరిగిన దాడి అని చెప్పారు. ఇది ఒక ప్రమాదకరమైన సంస్కృతి అని అన్నారు.

# అక్కున చేర్చుకున్న పాలమూరుకు కేసీఆర్ చేసిందేమిటి?



కొల్లాపూర్: తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

పాలమూరు అంటే ఎందుకింత చిన్నచూపు?

"పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి?శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి.



2034 వరకు పాలమూరు బిడ్డే సీఎం

భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడు. 2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ సీఎంగా ఉంటాడు. కేసీఆర్.. ఈ విషయాన్ని డైరీలోనో.. నీ గుండెలపైనో రాసుకో. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతా. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటా. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు.. చంద్రబాబుకు రేవంత్ విజ్ఞప్తి

తెలంగాణలోని ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. "చంద్రబాబూ.. మీరు విజ్ఞులు. మీరే కల్వకుర్తి మొదలుపెట్టారు. మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి మొదలైంది. మీ కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏం న్యాయం?చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా. పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. నాడు పాలమూరును మీరు దత్తత తీసుకున్నారు. చంద్రబాబూ.. మీరు బాధ్యతగా ఉండండి.. మమ్మల్ని బతకనీయండి. రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయాలని కోరుతున్నా" అని సీఎం అన్నారు.

## హైడ్రా అంటే డెమాలిషన్ కాదు డెవలప్‌మెంట్

హైదరాబాద్: తెలంగాణలో అక్రమ నిర్మాణాల తొలగింపు, చెరువుల రక్షణ, ప్రభుత్వ స్థలాలను కాపాడటమే లక్ష్యంగా హైడ్రా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరుపుకుంటోంది. ఈ సందర్భంగా అంబర్ పేట బతుకమ్మ కుంట వద్ద స్కూల్ స్టూడెంట్స్ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..'చెరువులను కాపాడాలనే ఉద్దేశ్యంతో మొదట్లో మేము చాలా అగ్రెసీవ్ గా వెళ్ళాం. అలా చేయడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయి. భావితరాలకు భవిష్యత్తు ఇవ్వడం కోసం హైడ్రా పని చేస్తుంది. సీఎం ఆదేశాలతో సామాజిక కోణంలో చూసి పేదల ఇళ్లు కూల్చడం లేదు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. హైడ్రా అంటే డెమాలిషన్ కాదు డెవలప్‌మెంట్. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన బతుకమ్మ కుంట ఒక షాంపిల్ మాత్రమే. త్వరగా ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగు లోకి వస్తాయి. గత ఏడాది జూలై 19న హైడ్రా ఏర్పడింది. డిజాస్టర్ మేనేజ్మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టం. ప్రభుత్వ స్థలాలు కాపాడటంపై ప్రత్యేక దృష్టి సారించాం. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు.. దాదాపు 500 ఎకరాల భూమి కాపాడాం. వాటి విలువ 30వేల కోట్లకు పైనే ఉంటుంది. బతుకమ్మ కుంటను వెలుగులోకి తెచ్చాము. ప్రజల సహకారంతో ప్రభుత్వ, ప్రజల ఆస్తులు కాపాడే ప్రయత్నం చేశాం. హైడ్రా అంటే కేవలం కూచివేతలు కాదు. రాబోయే రోజుల్లో మరింత పటిష్టంగా హైడ్రా పనిచేస్తుంది. పేద వారి మీద కాదు మా ప్రతాపం.. పెద్ద వారిపై కూడా హైడ్రా సమానంగా పని చేస్తుంది. హైడ్రాపై అనేక విమర్శలు చేశారు. సామాజిక కోణంలో హైడ్రా పని చేస్తుంది. సల్కాం చెరువుపై ఇంకా ఫైనల్ నోటిఫికేషన్ అవ్వలేదు. ఒవైసీ ఫాతిమా కాలేజీపై సామాజిక కోణంతో ముందుకు వెళ్తున్నాం. 140 చెరువుల ఫైనల్ నోటిఫికేషన్ ఉంది. మిగతా చెరువుల బౌండరీతో పాటు ఫైనల్ నోటిఫికేషన్ రాలేదు. ఫైనల్ నోటిఫికేషన్ వచ్చాక మిగతా %ఖీూ%, బఫర్‌లో వచ్చిన అక్రమ నిర్మాణాలపై ఫోకస్ చేస్తాం. ఈ ఏడాది సెప్టెంబర్ 21న ముఖ్యమంత్రి చేతుల మీదగా బతుకమ్మ కుంట లో బతుకమ్మ సెలబ్రేషన్స్ జరుగుతాయి. బతుకమ్మ కుంట పునరుద్దరణ చేయడం మా పనికి నిదర్శనం అని చెప్పుకొచ్చారు.

## టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా

అమరావతి: టీడీపీకి కేంద్ర మాజీ మంత్రి, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు రాజీనామా చేశారు. ఇటీవలే కేంద్రప్రభుత్వం ఆయనను గోవా గవర్నర్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన టీడీపీ ప్రాథమిక సభ్యత్వం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా చేశారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో పనిచేసేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

టీడీపీలో ఎన్నో అవకాశాలు అందుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇన్ని అవకాశాలు కల్పించిన పార్టీకి, సీఎం చంద్రబాబుకు అశోక్ గజపతిరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇటీవలే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తనకు గోవా గవర్నర్‌గా అవకాశం కల్పించిన నేపథ్యంలో పార్టీకి పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే గోవా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించవలసిందిగా ఆయన టీడీపీ అధిష్ఠానాన్ని కోరారు. ఈ మేరకు రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు పంపించారు.

ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం

అశోక్ గజపతి రాజు టీడీపీలో సీనియర్ నేత. విజయనగరం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీగా ఒకసారి గెలుపొందారు. అశోక్ గజపతి రాజు తన తండ్రి పీవీజీ రాజు బాటలోనే రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. అశోక్ గజపతి రాజు తొలిసారిగా 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా ఏపీ శాసనసభకు ఎన్నికయ్యారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి అశోక్ గజపతి రాజు పార్టీలో కొనసాగుతున్నారు. 1983లో టీడీపీ నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు రెండవసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో కూడా విజయనగరం నుంచి విజయం సాధించారు. అయితే, 2004లో అశోక్ గజపతిరాజు ఓటమి పాలయ్యారు. కానీ, 2009లో తిరిగి అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా కూడా పనిచేశారు.

కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు

2014లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన అశోక్ గజపతి రాజు ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాణ శాఖ మంత్రిగా చేశారు. 2018లో ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వచ్చేవరకు ఆయన కేంద్ర మంత్రిగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మరోసారి బరిలో నిలిచిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అదే సమయంలో విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు బరిలోకి దిగి ఓడిపోయారు. అయితే, 2024 ఎన్నికల్లో విజయనగరం నుంచి బరిలో దిగిన అదితి గజపతిరాజు విజయం సాధించారు.

## భూసేకరణకు రూ.5,300 కోట్లు!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మణిహారంలా భావిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణ పనుల్లో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ వేగవంతం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఓఆర్ఆర్ వెడల్పును 70 మీటర్ల నుంచి 140 మీటర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో, అందుకు అనుగుణంగా భూసేకరణ, నిధులపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం భూసేకరణకే దాదాపు రూ.5,000 కోట్లు, అటవీ భూముల కోసం మరో రూ.300 కోట్లు వెచ్చించాల్సి ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ ప్రాథమికంగా అంచనా వేసింది. మొత్తం 189 కిలోమీటర్ల పొడవున నిర్మించే ఈ ఓఆర్ఆర్.. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల మీదుగా వెళ్లనుంది. దీనికోసం సుమారు 3,400 హెక్టార్ల ప్రభుత్వ, పట్టా, అసైన్డ్ భూములతో పాటు 250 హెక్టార్ల అటవీ భూములు అవసరమవుతాయని అధికారులు గుర్తించారు. గతంలో 70 మీటర్ల వెడల్పు ప్రతిపాదనతో పోలిస్తే భూమి అవసరాలు, బడ్జెట్ రెట్టింపు కావడం గమనార్హం. ఈ భారీ ప్రాజెక్టును 8 నుంచి 10 ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టాలని భావిస్తున్నారు. సగటున 25 కిలోమీటర్లకు ఒక ప్యాకేజీ చొప్పున పనులు కేటాయించనున్నారు. కృష్ణా నదిపై అమరావతికి సమీపంలో మున్నలూరు-ముత్తాయిపాలెం మధ్య ఒకటి, వల్లూరుపాలెం-వల్లభాపురం మధ్య మరొకటి చొప్పున రెండు భారీ వంతెనలను నిర్మించనున్నారు. ఈ వంతెనలను వేర్వేరు ప్యాకేజీలుగా చేపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్‌హెచ్ఏఐ అధికారులు సిద్ధం చేస్తున్న సమగ్ర నివేదికను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు పంపనున్నారు. అక్కడ వివిధ కమిటీల ఆమోదం తర్వాత కేంద్ర మంత్రివర్గం తుది అనుమతి ఇవ్వనుంది. అనంతరం భూసేకరణ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమవుతుంది. ఆరు జాతీయ రహదారులను అనుసంధానించే ఈ ఓఆర్ఆర్‌కు కొత్త జాతీయ రహదారి నంబర్‌ను కేటాయించాలని కూడా కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు.




## లోకేష్ తో భేటీ వెనుక, అసలు విషయం చెప్పిన కేటీఆర్..!!

మంత్రుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేసారు. ఏపీ మంత్రి నారా లోకేష్‌ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూడు సార్లు కలిసారని కాంగ్రెస్ చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ సైతం ఢిల్లీలో మీడియా చిట్ ఛాట్ లో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. అర్ధరాత్రి లోకేష్ - కేటీఆర్ మీటింగ్ ఏంటని ప్రశ్నించారు. దీని పైన తాజాగా కేటీఆర్ స్పందించారు. తాను ఏపీ మంత్రి లోకేష్‌ను కలవలేదు.. కలిసినా తప్పేంటి? అని ప్రశ్నించారు. లోకేష్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని.. లోకేష్‌ను అర్ధరాత్రి కలవా ల్సిన అవసరం తనకు లేదని అన్నారు. రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. దుబాయ్ లో ఎవరో చనిపోతే తనకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. తన పైన చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి పరీక్షకు అయినా సిద్ధమని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని సెటైరికల్ పంచ్ వేశారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని విమర్శించారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించ డం లేదా? అని ప్రశ్నించారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు.

## రెండ్రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్

ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ..."గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్?తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

గ్రీన్ హైడ్రోజన్... గేమ్ ఛేంజర్

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు.

గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్స్‌ఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్‌హెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు, సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

## సత్య సాయి సేవా సమితి
# సేవలు అభినందనీయం

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరువు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల సత్య సాయి బాబా మందిరంలో గురు పూర్ణిమ పురస్కరించుకొని వంద రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ సమాజంలోని అట్టడగు వర్గాల అభివృద్ధికి సత్య సాయి బాబా చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందాయని తెలిపారు. పటాన్చెరులో సత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి సైతం గతంలో తాను సంపూర్ణ సహకారం అందించినట్టు గుర్తు చేశారు. గురు పూర్ణిమ ముగింపు ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 3 వేల మంది భక్తులను పుట్టపర్తి సత్యసాయి బాబా ఆశ్రమానికి తీసుకెళ్లెందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రామి రెడ్డి, గిరి, భక్తులు పాల్గొన్నారు.

# కుంటల ఆక్రమణలు తొలగించండి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్): ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలోగల ఆరు కుంటలు ఆక్రమణలకు గురి కావడంతో వీటిపై ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అహ్మద్ హుస్సేన్ ను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాదులోని ఆయా కార్యాలయాలలో వారితో సమావేశమై కుంటల అక్రమణాలపై వివరించారు. ప్రధానంగా పాశమైలారం పరిధిలోని కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్లవానికుంట, ఉబ్బాని కుంట, వడ్లవానికుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని వారి దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అణువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# లింగంపల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలం కేటాయించండి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్): జాతీయ రహదారి విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్ల స్టాండ్ లేకపోవడంతో నిరంతరం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద సరిపడా స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్ ను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని జాతీయ రహదారుల సంస్థ కార్యాలయంలో కృష్ణ ప్రసాద్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. శేరిలింగంపల్లి నుండి ఇస్నాపూర్ వరకు ఆటోలు నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్న వేలాది మంది డ్రైవర్లకు లింగంపల్లి చౌరస్తాలో ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా గిరాకీలు లేక ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం మూలంగా ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని ఇటీవల ఆటో డ్రైవర్ల జేఏసీ సైతం తమకు విన్నవించిందని తెలిపారు. నూతనంగా నిర్మించిన లింగంపల్లి ఫ్లైఓవర్ కింద ఆటో డ్రైవర్లకు అనుగుణంగా పార్కింగ్ స్థలం కేటాయిస్తే వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపవచ్చని కోరారు. ఇందుకు స్థానుకూలంగా స్పందించిన ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్ త్వరలోనే ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## గోదావరిఖని లో ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్న మిల్లెట్ ఆర్గానిక్ ఫుడ్ హెూటల్స్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): గోదావరిఖనిలో ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న మిల్లెట్ ఆర్గానిక్ ఫుడ్ హెూటల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లోపం డొమెస్టిక్ గ్యాస్ బదులు ప్రైవేట్ గ్యాస్ వాడుతున్నారు అధిక రేట్లకు టిఫిన్లు విక్రయిస్తున్నారు. ఈ ప్రాంతంలోని మిల్లెట్ ఆర్గానిక్ ఫుడ్స్ హెూటల్లు ఎలాంటి అనుమతులు లేకున్నా కూడా పుట్టగొడుగుల పుట్టుకస్తూ ప్రజలు ఆరోగ్యాలతో వారి ఉన్న వీక్ నెస్ క్యాష్ చేసుకుంటున్నా యాజమాన్యాలు. ఈ రోజులలో బీపీ, షుగర్లు అనే దీర్ఘకాలికమైన వ్యాధులను తగ్గించుకోవడం కోసం ఆరోగ్య సూత్రాలలో భాగంగా వెనుకటి తిండిని తినాలనే ఉద్దేశంతో కొంతమంది పూర్వపు పద్ధతిలో హెూటల్ అని ఈ ప్రాంతంలో వెలసినవి. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు సమకూర్చకుండా అందులో మిల్లెట్ హెూటల్లో ఆర్గానిక్ ఫుడ్ సగం కల్తీ చేస్తూ అధిక రేట్లకు టిఫిన్ లను విక్రయిస్తూ 45 నుండి 50 వరకు రూపాయలు టిఫిన్ ల పేరు మీద దోచుకుంటున్న యాజమాన్యాలు. పుట్టగొడుగుల్లా వెలిసిన హెూటల్లో శుభ్రత పరిశుద్ధత పాటించకుండా కనీసమైన మౌలిక వసతులు కల్పించకుండా అధికరేట్లకు విక్రయిస్తున్న హెూటల్ పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### సిద్దిపేట శాసనసభ్యుడు, మాజీ మంత్రి హరీష్ రావు

### రైతుల సమస్యలను వివరించిన రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 109 భూములకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బుధవారం మాజీమంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వివరించారు. ఈ భూములు గత కొన్ని దశాబ్దాలుగా రైతుల వినియోగంలో ఉన్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో సరైన నమోదు లేకపోవడంతో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో వారు అన్యాయానికి గురవుతున్నారని గోవర్ధన్ రెడ్డి హరీష్ రావుకు వివరించారు. ఫలితంగా నష్టపరిహారం అందక, రైతులు తమ జీవనాధారాలు కోల్పోయే పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించిన హరీష్ రావు, సంబంధిత అధికారులతో పూర్తిస్థాయిలో చర్చించి సమస్యకు తగిన పరిష్కారం తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిన్నారం మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, నాయకులు చంద్రారెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

# సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా 3వ సారి ఎకగ్రీవం

### సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై - 18: విప్లవ విద్యార్థి ఉద్యమాలనుండి అంచలంచెలుగాఎదిగిన. తాండ్ర సదానందం. గ్రామీణ ప్రాంతమైన సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో పుట్టి పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో పెరిగి రామగుండం హాస్టల్లో ఉండి జడ్పీ ఎస్ ఎస్. స్కూల్లో చదువు కుంటున్న సమయంలో విప్లవ విద్యార్థి సంఘమైన పి డి ఎస్ యూ. విద్యార్థి సంఘానికి ఆకర్షతులై. పి డి ఎస్ యూ. విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థి సమస్యలపై అనునిత్యం పోరాటాలు ఉద్యమాల్లో పాల్గొని. అంచాలంచాలుగా విద్యార్థి దశనుండి ఎదిగి 2003 లో సిపిఎం పార్టీలో చేరి ఎస్ ఫ్ ఐ. విద్యార్థి సంఘం లో ఆతరువాత యువజన సంఘ%శీ% రాష్ట్ర కమిటీ సభ్యునిగా తరువాత సీఐటీయూ కార్మిక రంగంలో కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి తరువాత పార్టీ బాధ్యతలు చేపట్టి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉంటు పేదల కోసం కార్మిక వర్గ హక్కుల కోసం అనునిత్యం పోరాటం చేసి 2007 నుండి 2008 సంవత్సరాం లో పెద్దపల్లి పట్టణంలో ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలను గుర్తించి వారికీ ఇండ్ల స్థలాలకోసం పెద్దపల్లి ఆర్ డి ఓ. ఆఫీస్ ముందు 5 రోజులుగా అమరన నిరాహారదీక్షలు చేపట్టడం జరిగింది 5 రోజుల తరువాత పోలీసులు అరెస్ట్ చేయడం కేసులు పెట్టడంజరిగింది. పేదలకు ఇండ్ల స్థలాలకోసం పెద్దపల్లి పట్టణంలో శాంతినగర్ లోగాల భూపోరాటంకు పిలుపునిచ్చి పేదలను కూడగట్టి నా నాయకత్వంలో. ఇండ్లు లేని నిరుపేదల పక్షనా ఉండి భూముల్లో ఎర్ర జెండాలు పాతి పేదల ఇండ్ల కోసం 5 రోజులుగా పోరాటం చేస్తున్న సందర్భంలో పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు 10 రోజులుగా జైల్లో ఉండి మళ్ళీ బయటికి రాగానే అంతటితో వెనుకంజ వేయకుండా మళ్ళీ భూపోరాటాన్ని ఉదృతం చేయడం జరిగింది. తద్వారా అప్పుడున్న సీఎం వైస్సార్ ల్యాండ్ పర్సస్ స్కీ మ్ కింద 20 ఎకరాల భూమిని ప్రభుత్వం చేత కొని పేదలకు భూములు పంచిన ఘనత సాదించుకోవడం జరిగింది. ఇప్పుడు డబుల్ బెడ్ రూములు కట్టించిన చందపల్లి మరియు కూనరం గేటు దగ్గర భూములు ఇప్పించి పట్టు విడవని వక్రమార్కుడిగా పోరాటం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సిపిఎం వ్యతిరేకస్తున్న సందర్భంలో సిపిఐ అనుకూలంగా



ఉన్నందున తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సిపిఐ పార్టీ లో చాడ వెంకట్ రెడ్డి నాయకత్వంలో 2012 లో సిపిఐ లో చేరడం జరిగింది. సిపిఐ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పెద్దపల్లి మండల కార్యదర్శి గా పనిచేస్తూ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి 2020 సంవత్సర%శీ% లో సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకత్వం నన్ను గుర్తించి సిపిఐ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి గా ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తిరిగి రెండవ సారిగా ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది పెద్దపల్లి జిల్లా 4 వ మహాసభల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎన్ స్ గార్డెన్ లో జరిగిన సందర్బంగా రాష్ట్ర నాయకత్వం పార్టీ కౌన్సిల్ సభ్యులు అందరు మళ్ళీ 3 వ సారిగా ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది. పార్టీ కౌన్సిల్ సభ్యులకు రాష్ట్ర నాయకత్వనికి హృదయ పూర్వక ధన్యవాదలు తెలియజేస్తు. విప్లవ ఉద్యమంలో అనేక నిర్బంధాలు పోలీస్ కేసులు ఎదుర్కొని ఈ స్థాయికి రావడనికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదలు తెలియజేసిన. సి పి ఐ. పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం.

# హాజరు శాతం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్, జూలై 18 (శుభోదయం న్యూస్): పాఠశాలలకు కళాశాలలకు విద్యార్థినీ విద్యార్థులను పంపించి హాజరు శాతం పెంచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి జడ్పీహెచ్ఎస్ స్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలను, వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, ఫ్రైడే డ్రై డే కార్యక్రమ నిర్వహణ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతుందని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులను తప్పనిసరిగా బడికి పంపించి నూరు శాతం హాజరు శాతమే లక్ష్యంగా పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు బాసటగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు పండుగలని వ్యవసాయ పనులని పిల్లలను బడికి వెళ్లకుండా మాన్పించడం వల్ల హాజరు కోల్పోవడంతో పాటు పాఠాలలో వెనుకబడి విద్యలో వెనుకబాటు తనం కనపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ మార్కులే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మెరుగైన వసతులు, నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. 10వ తరగతి ఫలితాల్లో మంచి పర్సంటేజీ తీసుకురావడం జరిగిందని, ఇంటర్లో డ్రాప్ అవుట్లు కారణంగా పర్సంటేజీలో వెనుకబడి ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో ఉత్తమ పర్సంటేజ్ లక్ష్యంగా ముందుకుపోతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో తల్లిదండ్రులు, చదువులు చెప్పే గురువులు తోడ్పాటు నందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తూ సాధ్యమైనంత తొందరగా ఇండ్లు నిర్మించుకోవాలని దశలవారీగా బిల్లులు అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులు ఎకౌంట్లో డబ్బులు జమ అవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమ అమలు తీరును స్వయంగా పరిశీలించి ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ, అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన ఉద్యమకారులను గుర్తించండి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీమాంధ్ర దోపిడి పాలనపై తెలంగాణ ఉద్యమకారులు తిరుగుబాటు చేసి అనేక పోరాటాల తోటి రాష్ట్రాన్ని సాధించి పెడితే నేడు అనేకమంది నకిలీ ఉద్యమకారులు ఉద్యమకారుల పేరుతో ముందుకు రావడం సిగ్గుచేటని ప్రభుత్వం వెంటనే నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. త్యాగాలు చేసినఉద్యమకాలను గుర్తించి నకిలీ ఉద్యమకారులను ఇంటికి సాగనంపాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమంతో సంబంధం లేని వారు త్యాగాలు అంటే ఏమిటో తెలియని వారు నేడు ఉద్యమకారులుగా రంగ ప్రవేశం చేయడం నిజమైన ఉద్యమకారులను అవమాన పరచడమేనని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోలీసుల లాఠీ దెబ్బతిని తుపాకీ తూటాలకు త్యాగాలు చేసి జైలు జీవితాలు గడిపి జై తెలంగాణ అంటూ బలిదానాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను వెంటనే గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే మా లక్ష్యం

### 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

### పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై- 18: సుల్తానాబాద్ పట్టణంలో బాలికల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా ప్రభుత్వ కళాశాలను ప్రోత్సహిస్తున్నామని 2023 సంవత్సరంలో ప్రారంభించిన ఈ కళాశాలలో మొదటి సంవత్సరమే 92 శాతం ఉత్తీర్ణత సాధించిందని రానున్న రోజుల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని అన్నారు. గతంలో కళాశాల పాఠశాలలో ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు



ఎదురవుతున్నాయని ప్రిన్సిపాల్ తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి అన్ని వసతులతో ఉన్న ఈ భవనాన్ని ఎంచుకొని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్విరామం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువగా 300 మంది విద్యార్థినిలు ఉండేలా కృషి చేయాలని తద్వారా జిల్లా మంత్రి శ్రీధర్ బాబు తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయంతో రానున్న రోజుల్లో అధునాతన సౌకర్యాలు ఉండే విధంగా 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో అధునాతన సౌకర్యాలు ఉన్న నూతన బిల్డింగ్ నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు వారం రోజుల్లోనే గీజర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు విద్యార్థుల భవిష్యత్తును విస్మరిసించారని ప్రస్తుతం ముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యతే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు మేస్ చార్జీలను పెంచారని పేర్కొన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం మనదని మన దేశంలో ఉన్న విద్యార్థులు రానున్న రోజుల్లో క్రీడల్లో సైతం రాణించాలని గోల్డ్ మెడల్ సాధించేలా క్రీడాకారులను తయారు చేయాలని అన్నారు. సుల్తానాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు అని ఇక్కడ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడ ల్లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని వారి సహకారంతో విద్యార్థులు రాణించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను తెలియచేసే నృత్యాలు ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్. ఆర్టీవో బి. గంగయ్య, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ అంజనీకుమారి, ప్రిన్సిపల్ వనజ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, తహసిల్దార్ బషీర్, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, భూపతిపూర్ జేబీపీ విద్యాలయం ప్రిన్సిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బి మఠం నూతన తాసిల్దారిగా కె. కార్తీక్ ...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బి.మఠం తాసిల్దార్ కె.కార్తీక్ గారికి మర్యాద పూర్వకంగా కలిసి సాలువ కప్పి,పూలమాలతో సత్కరించిన బి. మఠం మండల టిడిపి నాయకులు ఎస్సార్ శ్రీనివాస్ రెడ్డి,ముడుమాల పోల్ రెడ్డి, మల్లెపల్లి సర్పంచ్ నారాయణ,బండి సుబ్బయ్య, చెంచయ్యగారిపల్లె గురవయ్య,సోమిరెడ్డిపల్లి నారాయణ,చలపతి తదితరులు పాల్గొన్నారు.

## వర్షం నీటితో నిండిన తహాశీల్దారు కార్యాలయ ఆవరణ



యర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలో అర్ధ రాత్రి దంచి కొట్టిన వర్షానికి యర్రగొండపాలెం పట్టణంలోని ప్రదానా రహదారి జలమయంగా మారిపోయింది ప్రదారహదారి సెంటర్లలోని పలుదుకాణాలలోకి వర్షపు నీరుచేరింది, పలు ప్రభుత్వ కార్యాలయాల అవరణ లోకి నీరు చేరింది, బస్టాండ్ సెంటర్ లోని యర్రగొండపాలెం పట్టణ తహాశీల్దార్ కార్యాలయం ఆవరణ మునిగిపోయింది , కుంటను తలపిస్తంస్తోంది , ఉదయం లేస్తే వందల మంది ప్రజలు వచ్చిపోతు ఉంటారు , గత కొన్ని రోజులుగా దుర్వాసన వెదజల్లుతూ ఉందని కార్యాలయంకి వచ్చే ప్రజలు వాపోతున్నారు. తహాశీల్దార్ కార్యాలయం ముందు జాతీయ రహదారి భాగంలోని ప్రదానా డ్రైనేజీ నిండి కార్యాలయం భాగంలో పారుతుండడంతో దుర్వాసన వెదజల్లుతుంది. డ్రైనేజీ నీళ్ళు కార్యాలయం ఆవరణలోకి వస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని కార్యాలయంకు వచ్చి పోయే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూముల ఆన్లైన్ కుల ఆదాయాల తదితర సర్టిఫికెట్ల కోసం నిత్యం పదుల సంఖ్యలో తహాశీల్దార్ కార్యాలయానికి ప్రజలు వచ్చి పోతుంటారు. అదేవిధంగా చెట్లనీడలో సెద తీరేందుకు. చాలమంది జనం ఇక్కడకు చేరుతుంటారు, ప్రదానా రహదారికి తహాశీల్దారు కార్యాలయం తగ్గులో ఉండటంతో చిన్నవర్షం కురిసిన అవరణ నిండి పోతుంటుంది, వర్షం నీటితో పాటు మురుగునీరు కూడ చేరుతుండటంతో దోమలు వ్యాప్తి చెంది పగలే ప్రజల రక్తం తాగుతుంటాయి , దీంతో ఇక్కడికి వచ్చే ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది. అవరణలో చేరిన మురుగు లోనే తహాశీల్దారు కారు ఆపుకోవలసి ఉంటుంది , దీంతో ఆ మురుగు నీరు లేకుండా అడ్డుకట్ట వెయ్యలేక పోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా తహాశీల్దారు స్పందించి కార్యాలయ ఆవరణ లోకి నీళ్ళచేరకుండగా చెయలని ప్రజలు కోరుకుంటున్నారు.

### విజయవాడ గ్రామీణ వైద్యుల
## సమస్యల పరిష్కారం కొరకు



విజయవాడ,(శుభోదయం న్యూస్): ఆర్ఎంపీ పి.ఎం.పి తదితర సంఘాల సభ్యులకు నాయకులకు సభ్యుడు కోసం పనిచేయు సంఘ నాయకులకు సభ్యుడి శ్రేయస్కరం కోసం ఐకమత్యంగా అన్ని సంఘాల నాయకులు గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం విజయవాడ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రెస్ క్లబ్ గాంధీ నగర్ నందు అంశము 429 జీవో 465 జీవో లను ఆధారంగా ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్య లు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటూ ఆత్మీయ సమావేశం ఆర్ఎంపి పి.ఎం.పి సభ్యులు నాయకులు అందరూ కీ ఇదే మా ఆహ్వానం నిస్వార్ధంగా సభ్యులకు గ్రామీణ వైద్యుల సమస్యలు కొరకు పోరాడే వారు తప్పనిసరిగా ఆత్మీయ సమావేశానికి రావలసిందిగా కోరుచున్నాము గ్రామీణ వైద్యులు సమస్య లు పరిష్కారం కోసం మీ అభిప్రాయం ఆత్మీయ సమావేశం లో పాల్గొని మీ అభిప్రాయం తెలియజేయండి అహంకారానికి పోయి వాళ్ళు చిన్న మేము పెద్ద అనే తారతమ్యాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా పోరాడిన నాడే గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం అవుతాయి ఐకమత్యం లేక స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు గ్రామీణ వైద్యుల సమస్యలు శాశ్వత పరిష్కారం కాలేదు ఉత్తమ నాయకులు సభ్యుల కొరకు పనిచేయు సంఘాలు పెడరేషన్ నాయకులు గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు ఐకమత్యంగా ఆత్మీయ సమావేశంలో పాల్గొని సమావేశం విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము జాతీయ ఆర్ఎంపి పి ఎం పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు విజయవాడ 9885395466

## మానవతా సంస్థ వితరణతో మహిళకు కృత్రిమ కాలు అమరిక....



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణాజిల్లా గన్నవరం మండలం, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ-గన్నవరం యూనిట్ ఆర్ధిక సహకారముతో గన్నవరం కు చెందిన కొనకళ్ళ రామతులసి కి కృత్రిమ కాలు అందచేసినట్లు హీల్ సంస్థ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్ తెలిపారు. మండలం లోని, తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రం లో జరిగిన కార్యక్రమం లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్, గన్నవరం మానవతా యూనిట్ అధ్యక్షులు వీసం ప్రసాదరావు చేతుల మీదుగా కృత్రిమ కాలును అందచేశారు. ఈ కార్యక్రమం లో మానవతా - గన్నవరం యూనిట్ చైర్మన్ మదుపల్లి బాలకృష్ణ మూర్తి, కన్వీనర్ కర్రా వరప్రసాద రావు, కార్యదర్శి వడ్లమన్నాటి వెంకటకృష్ణ మోహన్, సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నాయకురాలు శ్రీమతి కృష్ణమ్మను కలిసి ఆరోగ్యం గురించి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు..



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఈరోజు పోరుమామిళ్ల గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకురాలు మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్పర్సన్ శ్రీమతి పి కృష్ణమ్మ గారుఇటీవల అనారోగ్యానికి గురై తిరిగి ఇంటికి వచ్చిన సందర్భంగా ఆమెను కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుస కున్న.వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు.కమలాపురం మాజీ శాసనసభ్యులు శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి . ఆ తర్వాత.ప్రస్తుత రాజకీయాల గురించి వారిద్దరూ చర్చించుకోవడం జరిగింది. గత వైఎస్ కుటుంబంతో రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబంతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకుంటూ మాట్లాడుకోవడం జరిగింది . మీ అమ్మ గారి ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది.

# వైయస్సార్సీపి విస్తృత స్థాయి సమావేశం..



బద్వేల్ నియోజకవర్గం శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): చంద్ర బాబు నాయుడు మానిఫెస్టో (రీ కాల్ మానిఫెస్టో)గుర్తు చేస్తూ పోరుమామిళ్ల చిత్త ఫంక్షన్ హాల్ లో పోరుమామిళ్ల మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. కడప వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ,ఎమ్మెల్యే సుధమ్మ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పాల్గొని అనంతరం దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ , రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ చంద్ర బాబు సూపర్ సిక్స్ అని ఎన్నికలు ముందు ఊదరకొట్టి ఇప్పుడు హామీలు నెరవేర్చకుండా పూటకో ఒక అపద్ధం చెప్తూ ప్రజలను మోసం చేయడం జరిగింది. బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అని చెప్పి ఇప్పుడేమో బాబు సూరిటీ మోసం గ్యారంటీ లాగ అయిపోయింది అని తెలిపారు. రైతులకు ఇస్తా అన్న 20000 వేలు ఏమైంది. ఆడబిడ్డలకు నెలకు 1500 ఇస్తా అన్న పథకం ఏమైంది. ఆడబిడ్డలకు ఉచిత బస్ ఏమైంది. ఇంటి ఇంటికి ఒక ఉద్యోగం అన్నారు ఉద్యోగం ఏమైంది. నిరుద్యోగులకు నెల నెల 3000 ఇస్తా అన్నారు ఏమైంది. 50 సంవత్సరాలు దాటిన యస్.సి, యస్.టి,బి.సి మైనారిటీ లకు ఇస్తా అన్న పెన్షన్ ఏమైంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 15 లక్షల మంది 50 సంవత్సరాలు దాటిన వారు ఉన్నారు అని వీరి అందరికీ పెన్షన్ ఇవ్వకుండా మోసం చేయడం జరిగింది అని తెలిపారు. చివరగా చంద్ర బాబు గార్ని ఒక్కటే సూటిగా ప్రశ్నిస్తున్న నిజంగా మీరు చెప్పిన హామీలు నెరవేర్చింటే మీరు సచివాలయాల వారిగా సంక్షేమ పథకాలు బోర్డులు పెట్టండి అని నిలదీశారు. మా జగన్న ప్రభుత్వంలో సచివాలయాలు వారిగా ఏ పథకం ఎంత మంది లబ్ధి పొందుతున్నారు అనేది ప్రజలకు స్పష్టంగా తెలియ చేశాం అని తెలిపారు. ఇలా చెప్పిన హామీలు అన్ని గాలికొదిలేసి ఇప్పుడేమో రాష్ట్రం పరిస్థితి బాగోలేదు అని హామీలు ఇవ్వకుండా తప్పించుకొనే ప్రయత్నం చేస్తా ఉన్నారు. కావున మన నాయకులు,కార్యకర్తలు చంద్ర బాబు చేసిన మోసాన్ని ప్రజల లోకి విస్తృతంగా తీసుకెళ్ళి ఏ పథకం కింద ఎంత డబ్బులు ప్రజలకు బాకీ ఉన్నారో అని ప్రజలకు తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు సీఎం భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,రాళ్లపల్లె నరసింహులు, రాజీవ్ భాష, చాపాటి లక్ష్మీనారాయణ, తులసి సురేష్ ,మాజీ జెడ్పిటిసి శారదమ్మ, పార్టీజిల్లా మహిళ విభాగ ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ, సింగల్ విండో చైర్మన్ వెంగల్ రెడ్డి , నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షు పొదిలి మస్తాన్ మనీ, మాజీ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్ , స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ షఫీ, పార్టీ నాయకులు వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు

సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బ్రహ్మంగారి మఠంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు అధికమవుతున్నాయని దీంతో ఏ సమయమైనా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వారు అన్నారు. దీంతో మందుబాబులు పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికులను భక్తులను సైతం ఇబ్బంది పెట్టే మందుబాబులు ఉన్నారని రోడ్ల మీద పడిపోవడం, గుడిలో పడిపోవడం వంటి జరుగుతున్నాయని వారన్నారు. కొంతమంది మచ్చలవిడిగా తాగి వచ్చేటువంటి యాత్రికులను నోటికి వచ్చినట్లు తిడుతూ వారిని బాధపెడుతున్నారని వారన్నారు. ఈ విషయాన్ని కూడా ఎక్సైంజ్ అధికారులకు తెలిసిన కూడా పట్టించుకోకపోవడం దారుణమని వారన్నారు. పుణ్యక్షేత్రంలో మద్యం అమ్మకాలు నిర్వహించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ ఐదు రోడ్ల కుడలిలోనే బెల్ట్ షాపు లను పెట్టుకోవడానికి మండల, స్థానిక నాయకుల అండదండలతో అనుమతితోనే ఇష్టానుసారంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు, బెల్ట్ షాపులకు కుతావేట దూరంలోనే గర్ల్స్ హై స్కూల్, ప్రవేట్ స్కూల్ ఉన్నాయని ఇదే రోడ్డుపైన విద్యార్థులు స్కూల్ కి వెళ్తారని, చిన్న పిల్లలను పిలుచుకుని తల్లులు వస్తారని, విద్యార్థులకు, మహిళలకు మందు బాబుల నుండి రక్షణ కరువయ్యే ప్రమాదం ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో లేకుండా చేయాలని ఇందుకు ఎక్సైంజ్, మరియు పోలీసు వారు కఠిన చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు, లేని పక్షంలో బ్రహ్మంగారిమఠం ప్రజలందరినీ ఐక్యం చేసి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గోవింద్, హరి, సుబ్బమ్మ, అజయ్ లు పాల్గొన్నారు.

## హనుమంతునికి జర్నలిస్టుల పూజలు




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు వెళుతున్న సందర్భంగా జంక్షన్ లో జర్నలిస్టులు అభయాంజనేయ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఏపీయూడబ్ల్యూజే నాయకులు అట్లూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడానికి రాజశేఖర్ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ జర్నలిస్టు శనివారం ఉదయం ఢిల్లీ బయలు దేరి వెళుతున్నారు. ఈ నేపద్యంలో స్వామివారి ఆశీస్సులు కోరుకుంటూ పూజలు నిర్వహించినట్లు అట్లూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, పల్లెపు అంకమ్మ బాబు , గోవాడ సునీల్, ఇంటి దేవ సహాయం, దరావత్ హరికృష్ణ , కొమ్మూరి పవన్, భాగ్యరాజు, కోట సురేష్ , వల్లూరి చక్రవర్తి, దాసరి చెంచు కృష్ణ, నల్లగంచు రామకృష్ణ, కిషోర్, దరావత్ రాజగోపాల్, నేమాల శ్రీధర్ , ఆకుల లక్ష్మి శ్రీను, కత్తుల రమేష్, లంక రమేష్, మలిశెట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### పాదయాత్ర ఫలితం - గీతనగర్
## మహిళకు ఔషధ సహాయం...



ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : మా మంత్రి వినగానే స్పందిస్తారు - సరోజకు హరీష్ బాబు చేతుల మీదుగా మందులు.ఆరోగ్య సహాయం కోసం చేసిన విన్నవింపుకు తక్షణ స్పందన - బీజేపీని విశ్వసించిన ప్రజలు.గీత నగర్ వాసికి మంత్రి సత్య కుమార్ యాదవ్ హస్తం.ముందుంటాం కష్టకాలంలో అండగా ఉంటాం.ప్రజల కోసం ప్రతి అడుగు - మంత్రి పాదయాత్రల ఫలితంగా నిజమైన సేవ-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు. ధర్మవరం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేపట్టిన ప్రజాసంక్షేమ పాదయాత్రల శ్రేణిలో భాగంగా ఇటీవల ధర్మవరం పట్టణంలోని గీత నగర్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గీత నగర్లో నివాసముండే కంచు కొమ్మల సరోజ అనే మహిళ మంత్రి ని కలిసి తన ఆరోగ్య సమస్యను విన్నవించింది. తాను హార్ట్ పేషెంట్ అని, ఇటీవల హార్ట్కు స్టంట్ వేయించినట్లు ఆమె తెలియజేసింది. ప్రస్తుతం ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో ప్రతినిత్యం తీసుకోవలసిన మందులు కొనడం చాలా కష్టంగా మారిందని, ఈ విషయంలో ప్రభుత్వం నుండి సహాయం అందించమని మంత్రి ని కోరింది. సరోజ పరిస్థితిని మంత్రి ఎంతో స్పృహతో పరిగణించి, వెంటనే స్పందించారు. మంత్రి ఆదేశాల మేరకు ఈ రోజు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి నాయకులు కుంచెపు నారప్ప, రవి, లు ధర్మవరం మంత్రి కార్యాలయంలో ఆమె ఆరోగ్యానికి అవసరమైన మందులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ - మన మంత్రి ప్రజల్లోకి నడుచుకుంటూ వెళ్లడం వెనుక ఉన్న నిజమైన ఉద్దేశం ఇదే. ఎవరి సమస్య అయినా ప్రాధాన్యంతో పరిగణించి వెంటనే పరిష్కరించడమే మాకు గమ్యం. సరోజ కి అందించిన మందులు ఆమెకు తక్షణ సహాయమే కాదు, మా బాధ్యతను నిరూపించే నిదర్శనం కూడా. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్రలు నడుస్తున్నాయని, ప్రతి ఒక్కరి జీవితం లో మార్పు తెచ్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని హరీష్ బాబు పేర్కొన్నారు.

### ఆసుపత్రి మౌలిక వసతులకు
## మరమ్మత్తుల శుభారంభం



ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర"( శుభోదయం న్యూస్): ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల మరమ్మతులు ప్రారంభం.బోరు - డ్రైనేజ్ పనులను దగ్గరుండి పర్యవేక్షించిన హరీష్ బాబు.మంత్రి సత్య కుమార్ మార్గదర్శకత్వంలో సమగ్ర అభివృద్ధి.ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైన ఆసుపత్రి సమస్యలు ఇక భవిష్యత్తులోనూ ఉండవు.ప్రజల ఆరోగ్యమే ధ్యేయం - బోరు, డ్రైనేజ్, వాటర్ సొంపు పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం.పారిశుద్ధ్యంపై రాజీ లేదు - ప్రభుత్వ ఆసుపత్రిలో తక్షణ మార్పులు చేపడుతున్నాం. -మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్నేళ్ళుగా నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గనిర్దేశనతో త్వరితగతిన చర్యలు ప్రారంభమయ్యాయి. గత పది సంవత్సరాలుగా మరమ్మత్తుల్లేకుండా నిరుపయోగంగా మారిన మంచినీటి బోరు, అలాగే నాలుగు సంవత్సరాలుగా పూడిపోయి పని చేయని డ్రైనేజ్ వ్యవస్థలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించే పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి.



ఆసుపత్రిలో రోగులకు కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆసుపత్రిలో ఉన్నతాధికారులతో కలిసి ఈ మరమ్మత్తుల పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా, ఆసుపత్రి సిబ్బంది గత కొన్ని సంవత్సరాలుగా వినియోగించని వాటర్ సొంపు పరిస్థితిని హరీష్ బాబు కి వివరించారు. దీనిపై హరీష్ బాబు వెంటనే స్పందిస్తూ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ ద్వారా సంప్రదించి, నిరుపయోగంగా మారిన వాటర్ సొంపును తక్షణమే మరమ్మతు చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% ఇన్నేళ్లుగా ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిన పాత పాలనను వెనక్కు నెట్టి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాప్రయోజనాలపై దృష్టి పెట్టింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో మేము చేపట్టిన ఈ చర్యలతో ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు మెరుగవుతాయి. ప్రజలు విశ్వాసంతో వైద్యం పొందే వాతావరణం నెలకొంటుంది. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే సామాన్యులకి మౌలిక వసతులు ఉండేలా చేయడమే తమ ముఖ్య లక్ష్యమని, ప్రజల సహకారంతో ధర్మవరం ఆసుపత్రిని అన్ని విధాలా మెరుగుపరిచేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్ర నాయక్, డా. మాధవి, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఓబ్లేష్, బిజెపి నాయకులు శ్యామరావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, లక్ష్మీనారాయణ, జూటూర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం శ్రీ. వై.యన్. బి.యిడి కళాశాలలో ముగిసిన.. టి యల్ యం (బోధనోపకరణాల కార్యశాల ) వర్క్షాప్..



ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : స్థానిక శ్రీ వై.యన్. బి.యిడి కళాశాలలో రెండు రోజుల టి యల్ యం (బోధనోపకరణాల కార్యశాల ) వర్క్షాప్ నిర్వహించబడింది.ఈ వర్క్షాప్ ముగింపు సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డా పిట్టా శాంతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా శ్రీ వై.యన్ బి.యిడి కళాశాల కరస్పాండెంట్ కానూరి స్వామినాయుడు,ఆత్మీయ అతిథులుగా శ్రీ వై.యన్ కళాశాల ట్రెజరర్ పోలిశెట్టి శ్రీరఘురాం,డీన్ డా గంధం శ్రీరామకృష్ణ హాజరయ్యారు. స్వామినాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యావిధానం లో నాణ్యమైన విద్య కొరవడిందని కాబోయే గురువులైన మీవంటి వారిద్వారా మంచి విద్య అందించబడాలన్నారు.బోధనోపకరణాల ద్వారా విద్యాబోధన జరిగినట్లయితే విద్యార్థులు శారీరక,మానసికవికాసాన్ని పొందుతారన్నారు.విద్యార్థులు చదువును ఎలా నేర్చుకోవాలి,గురువులు ఎలా బోధించాలి,ఒకరినొకరు ఎలా గౌరవించుకోవాలో తెలుసుకుంటే చదువు యొక్క సార్థకత నెరవేరినట్లేనన్నారు.ప్రాచీన కాలంలో ఏ పుస్తకాలు లేకుండా విద్యాభ్యాసం కొనసాగినప్పుడు సమాజంలో గౌరవమర్యాదలు తారా స్థాయిలో ఉండేవని నేడు శాస్త్రసాంకేతిక రంగాలను శాసించే స్థాయికి మనిషి ఎదిగినప్పుడు మానవతా విలువలు లోపిస్తున్నాయని ఇటువంటి లోపాలను సరిచేయవలసిన బాధ్యత గురువులపై ఉందన్నారు.ట్రెజరర్ పోలిశెట్టి శ్రీరఘురాం మాట్లాడుతూ ఛాత్రోపాధ్యాయులు సమాజానికి విద్యతో పాటు వినయం,సంస్కారం నేర్పినప్పుడే జీవితాలకు అర్థం పరమార్థం లభిస్తుందన్నారు.డీన్ డా గంధం శ్రీరామకృష్ణ మాట్లాడుతూ ఛాత్రోపాధ్యాయులు నిరంతరం సాధన,వృత్తి పట్ల అంకితభావం కలిగిఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలియజేసారు.అనంతరం అధ్యాపకులు,ఛాత్రోపాధ్యాయులు అతిథులను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముత్యాల కళ్యాణ్ అధ్యాపకులు జి రాధ ,సి హెచ్ రుద్రమదేవి ,సి హెచ్ వరలక్ష్మి అధ్యాపకేతర సిబ్బంది ప్రసాద్, ధనుంజయ,శ్రీనివాస్, పార్వతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్ 16 జిల్లా క్రికెట్ జట్టుకు కదిరి క్రీడాకారుడు



తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): ఆంధ్రా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ జిల్లా కడప నందు ప్రారంభం అయిన దక్షిణ మండల అంతర జిల్లాల అండర్ 16 క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న ఉమ్మడి జిల్లాల అనంతపురం క్రికెట్ జట్టుకు కదిరి క్రీడాకారుడు సంతోష్ ఎంపిక అయ్యాడు. కుడి చేతి వాటం లెగ్ స్పిన్నర్ అయిన సంతోష్, బ్యాటింగ్ తో పాటు మంచి ఫీల్డర్ కూడా. జిల్లా ప్రోబబుల్స్ పోటీలలో విశేష ప్రతిభ చూపాడు. సంతోష్ సాధన స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్నాడు.. సంతోష్ జిల్లా పోటీలలో రాణించి మరింత పై స్థాయి పోటీలకు ఎంపిక అవ్వాలని కదిరి శ్యాసన సభ్యులు మరియు కదిరి మండల క్రికెట్ అధ్యక్షులు కందికుంట వెంకట ప్రసాద్, ఉపాధక్ష్యులు పవన్ కుమార్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు, సాధన పాఠశాల యాజమాన్యం ఆశీస్సులు అందచేశారు.

### సాధారణ బదిలీలో భాగంగా వీడ్కోలు

## కార్యక్రమం పాల్గొన్న పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): 2025 జూన్ సాధారణ బదిలీలో భాగంగా వీరభద్రాపురము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు హెడ్మాస్టర్ గా పనిచేస్తూ కనిగిరి లింగారెడ్డి పల్లి ఉన్నత పాఠశాల కు బదిలీ అయిన గాదె కోటిరెడ్డి గారికీ,లక్షినరసాపురం ఉన్నత పాఠశాల కు బదిలీ అయిన ఏవి. సుబ్బరాజు (బయోలాజికల్ సైన్స్) గారికీ,ఫిజిక్స్ ఉపాధ్యాయులు షేక్ భాషా గారికీ ,ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మధుసూదన్ గారికీ, సోషల్ ఉపాధ్యాయులు బి. భాస్కరరావు గారికీ, పిడి వై. శివనాగరాజు గారికీ పాఠశాల తరపున ప్రస్తుత హెడ్మాస్టర్ బూర్ల సుధాకర్ రెడ్డి , పామూరు మండల విద్యాశాఖాధికారి పి.కోటిరెడ్డి గారు, వీరాభద్రపురం సర్పంచ్ పువ్వాడి జయమ్మ గారు, పి. రామారావు గారు, పి. వెంకటేశ్వర్లు ,అడుసుమల్లి ప్రభాకర్ రావు ,గుంటుపల్లి శ్రీనివాసులు, కిరణ్, ఉపాధ్యాయులు వై రామచంద్ర రెడ్డి, ఎం జనార్ధన్ రావు, గంగాధర్ రెడ్డి, తోట రమేష్, అనంత నాగలక్ష్మి, ప్రసాదరావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓ మనిషి.....



మంచితనాన్ని మంటకలిపి పైకం వెనకాల
పరుగెత్తి పరుగెత్తి అలసిపోయి కట్టెల పాన్పుపై
ఆదమరిచి కనురెప్పలు అర్పి నిద్రపోతున్న ఓ మనిషి..!
నీ చివరి అంతిమ యాత్రలో నిన్ను మోయడానికి
నేను అంటే నేను పోటీపడాలి అలా బ్రతుకు
ఓ మనిషి..!
నీ బంధుగణంకోసం, నీ రక్తసంబంధం కోసం,
నీ వాళ్ళ కోసం కుళ్ళు,కుతంత్రాలు చేసి
కూడబెట్టిన నీ పైకంపై దేగలా వాలారే తప్ప....
ఒక్కరు కూడా నీ దారిదాపుల్లోకి రాలేదు..!
నీ చివరి అంతిమ యాత్రలో నిన్ను మోయడానికి
నేను అంటే నేను పోటీపడాలి అలా బ్రతుకు
ఓ మనిషి..!
సంపాదించు కోవాల్సింది కేవలం ఆస్తి అంతస్తులు
మాత్రమే కాదు నలుగురు మిత్రులనికూడా అని
మరవకు ఓ మనిషి..!
నీ చివరి అంతిమ యాత్రలో నిన్ను మోయడానికి
నేను అంటే నేను పోటీపడాలి అలా బ్రతుకు
ఓ మనిషి..!
బందుజనం స్మశానం వరకు వస్తే...,
తలపై రూపాయి నాణెం ఒంటిపై తెల్లని వస్త్రం
నోట్లో గుప్పెడు బియ్యం నీతో కలిసి బూడిద
అయితాయే తప్ప నీతో కలిసి రావు ఒక్క
నీ మంచితనం తప్ప అది తెలుసుకో ఓ మనిషి..!
నీ చివరి అంతిమ యాత్రలో నిన్ను మోయడానికి
నేను అంటే నేను పోటీపడాలి అలా బ్రతుకు
ఓ మనిషి..!
నీకు చేతనైతే నలుగురికి సాయంచేయి, కానీ
కీడుమాత్రం చేయకు ఓ మనిషి..!
పెన్ను రాయను అని మొరాయిస్తున్న నిష్ణాతులైన
మహనీయుల, అనుభవజ్ఞుల మాటలను
సిరాగా నింపి.
%జలజల రాలుతున్నా మధురమైన అక్షరాలను
కవిత రూపంలో మీ ముందు పెట్టాను. తప్పులు
ఉంటే మంచి మనసుతో మన్నిస్తారని ఆశిస్తూ..

(రచన : మంజుల పత్తిపాటి.
మాజీ డైరెక్టర్
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ.
యాదాద్రి భువనగిరి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.
చరవాణి 9347042218)

## ప్రజలు పరిశుభ్రత పాటించాలి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

-ఎంపీడీవో జలంధర్ రెడ్డి





వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామ పంచాయతీ, నర్సాయిగూడెం వెంకటాపురం గ్రామ పంచాయతీ,గుర్నాథ్ పల్లెలో ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి శుక్రవారం పర్యటించి ఇంటింటికి తిరిగి పరిశుభ్రత పాటించాలి, రోగాల బారిన పడకుండాతగు జాగ్రత్తలు తీసుకోవాలి,నీరు నిల్వ లేకుండాచూసుకోవాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పరిశీలించి,ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవెల్ నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తెలియజేశారు.అంగన్వాడీ స్కూల్ సందర్శించి,వారికి సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేష్, మౌనిక,సురేష్,నరేష్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముగ్గురి డీఎన్‌ఏతో ముద్దుల పిల్లలు

## వంశపారంపర్య వ్యాధులకు చెక్ ప్రపంచంలోనే తొలిసారి బ్రిటిష్ సైంటిస్టుల ఘనత


వేలాది మంది మహిళలను మాతృత్వానికి దూరం చేస్తున్న మైటోకాండ్రియా సంబంధిత వంశపారంపర్య వ్యాధులకు బ్రిటన్‌లో జీవ శాస్త్రజ్ఞులు వినూత్న మార్గం ద్వారా చెక్ పెట్టారు. ప్రపంచంలోనే తొలిసారిగా ముగ్గురి డీఎన్ఏ సాయంతో శిశువుల పుట్టుకను సుసాధ్యం చేసి చూపించారు. వంశపారంపర్యంగా పిల్లలు మైటోకాండ్రియా లోపాలతో పుడుతున్న కుటుంబాలకు ఇది అక్షరాలా వరప్రసాదంగా మారింది. ఈ పద్ధతిలో బ్రిటన్‌లో ఇటీవలే తొలిసారిగా తొమ్మిది మంది పండంటి పాపాయిలు జన్మించారు. వీరిలో నలుగురు బాబులు కాగా ఐదుగురు ఆడపిల్లలు. వారిలో ఇద్దరు కవలలు కావడం విశేషం. తమ కుటుంబాలకు తరతరాల శాపంగా పరిణమించిన ప్రాణాంతమైక మైటోకాండ్రియా లోపాలేవీ లేకుండా వారంతా పూర్తి ఆరోగ్యంతో పుట్టడం విశేషం! దీన్ని వైద్య చరిత్రలోనే కీలక మైలురాయిగా భావిస్తున్నారు.

### మైటో లోపాలుంటే అంతే...

మైటోకాండ్రియా లోపాలతో పుట్టే పిల్లల్లో జీవక్రియలకు కావాల్సిన ఎలాంటి శక్తీ ఉండదు. చివరికి కనీసం గుండె కొట్టుకోవడానికి అవసరమైన శక్తి కూడా ఒంట్లో లేకుండా పోతుంది. దాంతో కండరాలు అత్యంత శక్తిహీనంగా మారతాయి. దాంతో మెదడు దెబ్బ తినడం మొదలుకుని గుడ్డితనం దాకా నానారకాల వ్యాధుల బారిన పడతారు. చాలా కేసుల్లో ఇలాంటి పిల్లలు బతికి బట్టకట్టడం కూడా గగనమే. రోజుల వ్యవధిలోనే మృత్యువాత పడి తల్లిదండ్రులకు తీరని గర్భశోకం మిగులుస్తుంటారు. ఇంతటి విపత్తుకు కారణమయ్యే మైటోకాండ్రియా లోపాలు అత్యధిక కేసుల్లో తల్లి నుంచే నవజాత శిశువుకు సంక్రమిస్తుంటాయి. ప్రతి 5,000 మంది పిల్లల్లో ఒకరు ఈ సమస్యలతో పుడుతుంటారు. ఈ నేపథ్యంలో బ్రిటన్‌లో ఏటా కనీసం 20 నుంచి 30 మంది దంపతులు ఈ సరికొత్త చికిత్స విధానంతో సంతానపు కలను నిజం చేసుకోనున్నట్టు వైద్య నిపుణులు చెబుతున్నారు.

### ఇలా సరిచేశారు...

బ్రిటన్ జీవ శాస్త్రజ్ఞులు కనిపెట్టిన కొత్త విధానంలో పాపాయిలు తమ డీఎన్ఏలో అత్యధిక శాతాన్ని తల్లిదండ్రుల నుంచే పొందుతారు. కాకపోతే దాతగా వ్యవహరించే మరో ఆరోగ్యకరమైన మహిళ నుంచి అత్యల్ప పరిమాణంలో, అంటే 0.1 శాతాన్ని అందుకుంటారు. మైటోకాండ్రియా పిల్లలకు కేవలం తల్లి నుంచే అందుతుంది. ఈ సరికొత్త డీఎన్ఏ తల్లి ద్వారా వంశపారంపర్యంగా వచ్చే



మైటోకాండ్రియా లోపాలను పూర్తిస్థాయిలో అరికడుతుంది. తద్వారా పిల్లలు పూర్తి ఆరోగ్యంతో పుడతారు. సదరు డీఎన్ఏ మార్పు వారి వారసులందరికీ పారంపర్యంగా అందుతూ వెళ్తుంది.

### మైటోకాండ్రియా...కణంలో శక్తి భాండాగారం

స్థూపాకృతిలో ఉండే మైటోకాండ్రియా సులువుగా అర్థమయేలా చెప్పాలంటే ఒక సూక్ష్మ కణాంగం. కణంలో జరిగే అనేకానేక జీవక్రియలకు అవసరమైన శక్తినంతటినీ సిద్ధం చేసి పెట్టేది ఇదే. అందుకే మైటోకాండ్రియాను కణం తాలూకు శక్తి భాండాగారమని చెబితే అతిశయోక్తి కాదు. అసలు మనం శ్వాసిస్తున్నామంటే అందుకు కారణం కూడా మైట్రోకాండ్రియానే. తినే ఆహారాన్ని ఇది శరీర క్రియలు జరిగేందుకు కావాల్సిన శక్తిగా మారుస్తుంది. అందుకోసం ఆక్సిజన్‌ను ఉపయోగించుకుంటుంది. పాక్షిక స్వయంప్రతిపత్తితో పని చేయడం వీటి ప్రత్యేకత. ఇవి రెండు పొరలతో కూడుకుని ఉంటాయి. చూసేందుకు ఇవి అచ్చం కణత్వచాన్ని తలపిస్తాయి.

### పదేళ్ల ముందే కనిపెట్టినా...

నిజానికి ఈ 'ముగ్గురి డీఎన్ఏ' పద్ధతిని బ్రిటన్‌లోని న్యూక్యాజిల్ విశ్వవిద్యాలయానికి చెందిన ట్రైన్ హాస్పిటల్స్, ఎన్‌హెచ్ఎస్ ఫౌండేషన్ ట్రస్ట్ జీవ శాస్త్రవేత్తలు పది సంవత్సరాల క్రితమే కనిపెట్టారు. భార్య అండంతో పాటు దాతగా వ్యవహరించే మరో ఆరోగ్యకరమైన మహిళ నుంచి సేకరించిన అండాన్ని కూడా భర్త వీర్యంతో లేబోరేటరీలో విడిగా ఫలదీకరణ చెందిస్తారు. అనంతరం రెండో పిండంలోని ఆరోగ్యకరమైన మై టోకాండ్రియాను భార్య పిండంలోకి చొప్పిస్తారు. తద్వారా పుట్టే పాపాయి జన్యుపరంగా తల్లిదండ్రుల లక్షణాలనే పుణికి పుచ్చుకుంటుంది. కానీ మైటోకాండ్రియా లోపా లేవీ లేకుండా ఆరోగ్యకరంగా పుడుతుంది.

### బ్రిటన్‌లోనే అనుమతి

ఈ 'ముగ్గురి డీఎన్ఏ' విధానానికి ప్రస్తుతం కేవలం బ్రిటన్‌లో మాత్రమే అనుమతి ఉంది. ఈ మేరకు 2015 సంవత్సరంలోనే అక్కడి పార్లమెంట్ ఓ చట్టాన్ని ఆమోదించింది. కానీ ఇలా పుట్టే పిల్లల్లో 0.1 శాతం వేరే మహిళ డీఎన్ఏ ఉంటుంది. అది ముందు తరాలకు కూడా అవిచ్ఛిన్నతంగా అందుతూ వెళ్తుంది. మరోలా చెప్పాలంటే సదరు కుటుంబపు డీఎన్ఏలో శాశ్వత మార్పు లు చోటుచేసుకుంటాయి. దాంతో ఈ పద్ధతిపై అప్పట్లోనే తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.

### మాకిది కొత్త జీవితం

"ఆరోగ్యకరంగా పిల్లలను కనడం ఈ జన్మకు సాధ్యం కాదన్న నిశ్చయానికి వచ్చి భారంగా బతుకీడుస్తున్నాం. ఎట్టకేలకు మా పాలిట వరప్రసాదంలా ఈ కొత్త తరహా చికిత్స అందివచ్చింది. పూర్తి జీవశక్తితో కళకళలాడుతూ ముద్దులు మూటగడుతున్న మా బుజ్జాయిని చూస్తుంటే ఆనందంతో నోటమాట కూడా రావడం లేదు. ఇది నిజమంటే ఇప్పటికీ ఓ పట్టాన నమ్మబుద్ధే కావడం లేదు"

# రుణభారంతో దేశం కుదేలు

భారతదేశం గత దశాబ్దకాలంలో అనేక ఆర్థిక సంస్కరణలు, సామాజిక పథకాలు, రాజకీయ మార్పులను చవిచూసింది. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశ ఆర్థికవృద్ధి, ఉపాధి కల్పన, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై ఎన్నో వాగ్దానాలు చేసింది. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికలు, సామాజిక వాస్తవాలు సామాన్య పౌరుడి జీవితంలో పెరిగిన అప్పుల భారాన్ని, ఆర్థిక సంక్షోభాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఇటీవల విడుదల చేసిన ఫైనాన్షియల్ స్టెబిలిటీ రిపోర్ట్- 2025 ప్రకారం, దేశంలోని ప్రతి పౌరుడిపై సగటున రూ. 4.8 లక్షల అప్పు ఉంది. ఇది గత రెండేళ్లలో రూ. 90,000 మేర పెరిగింది. ఈ గణాంకాలు సామాన్యుడి జీవన పరిస్థితులు ఎంత దిగజారాయో చాటుతున్నాయి. ఆర్‌బిఐ నివేదిక ప్రకారం, 2023 మార్చిలో ఒక్కో పౌరుడిపై అప్పు రూ. 3.9 లక్షలుగా ఉండగా, 2025 మార్చి నాటికి ఇది రూ. 4.8 లక్షలకు చేరింది. ఈ రూ. 90,000 పెరుగుదల సామాన్యుడి ఆర్థిక ఒత్తిడిని సూచిస్తుంది. దేశ జిడిపిలో అప్పుల వాటా 41.9 శాతంగా ఉంది. ఇందులో గృహ రుణాలు 29 శాతం. క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు, మొబైల్ ఇఎంఐలు 54.9 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మరో ఆందోళనకర అంశం ఏమిటంటే, లోన్- టు-వాల్యూ (ఎల్‌టివి) రేషియో 70 శాతానికి పైగా ఉండటం. ఇది రుణాల రికవరీని కష్టతరం చేస్తుంది. అంతేకాక, 25 శాతం రిటైల్ రుణాలు సురక్షితం కానివిగా గుర్తించారు. ఇది ఆర్థిక వ్యవస్థలో అస్థిరతను సూచిస్తుంది. ఫోర్బ్ నివేదిక ప్రకారం, దేశంలో సగటు తలసరి ఆదాయం రూ. 2.16 లక్షలు మాత్రమే. అంటే, సామాన్యుడి అప్పు అతని ఆదాయం కంటే రెండింతలకు పైగా ఉంది. ఈ అసమతుల్యత సామాన్య పౌరుడు తన రోజువారీ జీవన అవసరాల కోసం అప్పులపై ఆధారపడుతున్నాడని స్పష్టం చేస్తుంది. ఆర్‌బిఐ గణాంకాలు చెప్పేది ఏమిటంటే 55% అప్పులు, ఆస్తుల సృష్టికి కాకుండా, కేవలం జీవన ఖర్చుల కోసమే తీసుకోబడుతున్నాయి. క్రెడిట్ కార్డుల వాడకం, వ్యక్తిగత రుణాలు, ఇఎంఐలు ఈ ధోరణికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. సామాన్యుడు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. మొదటిది, నిత్యావసర వస్తువుల ధరలు గత 11 ఏళ్లలో దాదాపు 300 శాతం పెరిగాయి. ఆహారం, ఇంధనం, గృహ ఖర్చులు, విద్య, వైద్యం వంటి అంశాలు సామాన్యుడికి భారంగా మారాయి. రెండవది, ద్రవ్యోల్బణం పెరిగినా, వేతనాలు దానికి అనుగుణంగా పెరగలేదు. చాలీచాలని జీతాలతో కుటుంబ



ఖర్చులను భరించలేక, ప్రజలు అప్పులపై ఆధారపడుతున్నారు. మూడవది, నైపుణ్యానికి తగిన ఉపాధి అవకాశాలు తగ్గాయి. యువతలో నిరుద్యోగం రేటు గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది, ఇది ఆర్థిక అస్థిరతకు దారితీస్తోంది. ఈ పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని పథకాలు- ఉదాహరణకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై), ఆయుష్మాన్ భారత్- పేదలకు సహాయం చేసే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. అయితే, ఈ పథకాలు అమలులో లోపాలు, అవగాహన లేమి లేదా అర్హత సమస్యల వల్ల సామాన్యుడికి పూర్తి ప్రయోజనం చేకూరడం లేదు. ఉదాహరణకు, పిఎంఎవై కింద గృహ రుణాలపై సబ్సిడీలు అందుతున్నప్పటికీ అర్హత నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియలు సంక్లిష్టంగా ఉండటం వల్ల చాలా మంది ఈ ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ వంటి విమర్శకులు, మోడీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో విఫలమైందని ఆరోపిస్తున్నారు.

అచ్చేదిన్ నినాదంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, వాస్తవానికి ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టిందని వాదిస్తున్నారు. ఒక వైపు సామాన్యులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే, ప్రభుత్వానికి సన్నిహిత వ్యాపార వేత్తలు మాత్రం అపార సంపదను సృష్టించుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఉదాహరణకు, ఐటి హార్డ్‌వేర్, బయో టెక్నాలజీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ ఈ ప్రయోజనాలు ప్రధానంగా కార్పొరేట్ రంగానికే చేకూరుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంక్షోభాన్ని తగ్గించడానికి, ప్రభుత్వం కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. మొదట ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి. నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించడం అత్యవసరం. రెండవది, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి. మూడవది, రుణాల విషయంలో పారదర్శకత, సురక్షిత రుణవిధానాలను అమలు చేయాలి. అంతేకాక సామాన్యులకు విద్య, వైద్యం, గృహసౌకర్యాలు అందించే పథకాలు సులభతరం చేయాలి. తద్వారా వారు అప్పులపై ఆధారపడకుండా ఉండగలరు. మోడీ పాలనలో దేశం కొన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పటికీ, సామాన్యుడి జీవనపరిస్థితులు మాత్రం ఆశాజనకంగా లేవు. పెరిగిన అప్పుల భారం, ద్రవ్యోల్బణం, ఉపాధి అవకాశాల కొరత వంటివి పేద, మధ్యతరగతి ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక స్థిరత్వం, సామాజిక సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే సామాన్యుడి జీవితం మరింత కష్టాల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.

## ఆధార్ అప్డేట్ ప్రత్యేక క్యాంపు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూలై -18: ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ లో ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్, తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు ఉండాలని అన్నారు. ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులు పేరు స్పెల్లింగ్ పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా ప్యాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిటెడ్ చేసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డు లో డేట్ అఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్ , 21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్డేట్ కోసం బయట 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఈ క్యాంపులో అవసరం లేదని అన్నారు. ఆధార్ అప్డేషన్ అవసరం ఉన్నవాళ్లు ఈ 15 రోజుల వ్యవధిలో కావలసిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్లో ఏర్పాటుచేసే ఆధార్ అప్డేట్ క్యాంపు ను అవసరమైన ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే

## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రేవూరి ప్రకాష్ రెడ్డి....



శుభోదయం న్యూస్, సంగెం: సంగెం మండలం, ఖిలా వరంగల్ మండలం 17వ డివిజన్ కు చెందిన అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. శుక్రవారం సంగెం మండలం, ఖిలా వరంగల్ మండలం 17వ డివిజన్ కు చెందిన పేద కుటుంబాలకు అశాలపల్లి క్రాస్ రోడ్ లోని కూచన గార్డెన్స్ నందు నూతన రేషన్ కార్డులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని,గత 10 సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో నిరాశతో పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారని అన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూస్తుంటే నాకు గర్వంగా ఉందన్నారు.నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం నిరంతరమైన ప్రక్రియ అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.నాలుగు పవిత్రమైన కార్యక్రమాలు సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు ను తీసుకున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పరకాల నియోజకవర్గంలో మహిళల అభ్యున్నతి కొరకు మహిళా డైరీ, స్కిన్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన రిషబ్ పంత్..
# రోహిత్ శర్మ రికార్డు బ్రేక్



సిక్సర్లు బాదిన భారత ఆటగాడిగా పంత్ రికార్డులెక్కాడు. పంత్ ఇప్పటివరకు డబ్ల్యూటీసీలో 35 మ్యాచ్‌లు ఆడి 58 సిక్సర్లు బాదాడు. ఇంతకుముందు ఈ రికార్డు టీమిండియా మాజీ టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ(56) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో రోహిత్‌ను రిషబ్ అధిగమించాడు. ఇక ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన జాబితాలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(83) అగ్రస్థానంలో ఉండగా.. పంత్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 359 పరుగులు చేసింది. భారత ఇన్నింగ్స్‌లో కెప్టెన్ శుబ్‌మన్ గిల్(127 నాటౌట్), యశస్వి జైశ్వాల్(101) సెంచరీలతో మెరిశారు.



టెస్టు క్రికెట్‌లో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ మరోసారి తన సత్తా చాటాడు. లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో పంత్ ఫియర్‌లెస్ ఇన్నింగ్స్ ఆడాడు. యశస్వి జైశ్వాల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన రిషబ్.. తనదైన స్టైల్లో బ్యాటింగ్ చేశాడు. మొదటి రోజు ఆటముగిసే సమయానికి పంత్ 65 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు 6 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఈ క్రమంలో పంత్ ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

### హిట్‌మ్యాన్ రికార్డు బ్రేక్..

వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ హిస్టరీలోనే అత్యధిక

# ఆరోజు ముగ్గురం సెంచరీలు చేశామన్న సచిన్..



## గంగూలీ రిప్లై ఇదే



ఇంగ్లండ్ తో టెస్టు సిరీస్ ప్రయాణంలో టీమిండియా శుభారంభం అందుకుంది. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో.. శుక్రవారం మొదలైన తొలి టెస్టు మొదటి రోజు ఆటలోనే పటిష్ట స్థితిలో నిలిచింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన గిల్ సేన.. 85 ఓవర్ల ఆటలో మూడు వికెట్ల నష్టానికి మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 359 పరుగులు సాధించి పట్టు బిగించింది. ఓపెనర్లలో కేఎల్ రాహుల్ (42) రాణించగా.. యశస్వి జైస్వాల్ (101) శతకంతో చెలరేగాడు. ఇక టీమిండియా టెస్టు సారథిగా తొలి మ్యాచ్‌లో శుబ్‌మన్ గిల్ కూడా అద్భుత సెంచరీతో మెరిశాడు. శుక్రవారం నాటి ఆట ముగిసే సరికి గిల్ 127 పరుగులతో క్రీజులో ఉండగా.. వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ 65 పరుగులతో అతడికి తోడుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌లో మొదటి టెస్టులో తొలి రోజు టీమిండియా ప్రదర్శనపై బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ సంతృప్తి వ్యక్తం చేశాడు. కేఎల్ రాహుల్, జైస్వాల్, గిల్, పంత్‌లను ప్రశంసిస్తూ ట్వీట్ చేశాడు. "కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ భారత ఇన్నింగ్స్‌కు బలమైన పునాది వేశారు. ఇక అద్భుతమైన శతకాలు బాదిన జైస్వాల్, శుబ్‌మన్ గిల్‌లకు శుభాకాంక్షలు. రిషభ్ పంత్ కూడా వీరితో సమానంగా తన వంతు పని పూర్తి చేశాడు. టీమిండియా బ్యాటింగ్‌ను చూస్తుంటే.. నాకు 2002లో హెడింగ్లీలో.. రాహుల్ ద్రవిడ్, సౌరవ్ గంగూలీ, నేను తొలి ఇన్నింగ్స్‌లో శతకాలు బాదడం గుర్తుకువచ్చింది. ఆ టెస్టులో మేము గెలిచాము. యశస్వి, శుబ్‌మన్ తమ పని పూర్తి చేశారు. ఇక మూడో సెంచూరియన్ ఎవరు అవుతారో చూడాలి" అని సచిన్ టెండుల్కర్ పేర్కొన్నాడు. ఇందుకు టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్పందిస్తూ.. "హాయ్ చాంప్.. ఈసారి నలుగురు సెంచరీలు చేస్తారేమో.. పిచ్ బాగుంది.. పంత్.. కరుణ్ కూడా శతకాలు బాదుతారేమో! అయితే, 2002 నాడు తొలి రోజు పిచ్ స్వభావానికి ఇప్పటి వికెట్‌కు కాస్త తేడా ఉంది" అని బదులిచ్చాడు. కాగా 2002లో ఇదే వేదికపై సచిన్ టెండుల్కర్ గంగూలీతో కలిసి 249 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఇక టెండుల్కర్ 303 బంతుల్లో 193 పరుగులు సాధించగా.. గంగూలీ 128 రన్స్ స్కోరు చేశాడు. అదే విధంగా.. 'వాల్' రాహుల్ ద్రవిడ్ 148 పరుగులు చేయగా.. అప్పటి ఓపెనర్ సంజయ్ బంగర్ 68 రన్స్ రాబట్టాడు. కాగా ఇప్పటి వరకు ఇంగ్లండ్- టీమిండియా మధ్య టెస్టు సిరీస్‌ను పటౌడీ ట్రోఫీగా పిలిచేవారు. తాజాగా దీనికి టెండుల్కర్-ఆండర్సన్ ట్రోఫీగా నామకరణం చేశారు. ఇక దఫా పర్యటనలో భారత్ ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల్లో తలపడనుంది. ది బ్యాటర్ విరాట్ కోహ్లి, స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్, రోహిత్ శర్మ టెస్టులకు గుడ్‌బై చెప్పిన తర్వాత.. టీమిండియా ఆడుతున్న తొలి సిరీస్ ఇదే. రోహిత్ స్థానంలో టెస్టు జట్టు కెప్టెన్‌గా పగ్గాలు చేపట్టిన యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్‌కు ఈ సిరీస్ ప్రతిష్టాత్మక?ంగా మారింది.

# మహిళలకోసం బెస్ట్ అండ్ హెల్దీ ఆసనాలు

మహిళల ఆరోగ్యానికి, అంతర్గత ఆనందానికి మేలైన సాధనంగా యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. నేడు యోగా డే సందర్భంగా కొన్ని ఆసనాలు.

### హెల్దీగా.. హ్యాపీగా...

కోణాసనం: సైడ్ యాంగిల్ పోజ్ గా పిలిచే ఈ ఆసనం వేస్తే.. శరీరం బాగా స్ట్రెచ్ అవుతుంది. కాళ్లు, చేతులకు బలం చేకూరుతుంది. వెన్ను నొప్పి, సయాటికా సమస్యకు పరిష్కారం లభిస్తుంది. వృక్షాసనం: నిటారుగా నిల్చొని, ఒక పాదాన్ని రెండవ కాలు మధ్యకి తీసుకొచ్చి, రెండు చేతులు తలమీదుగా పూర్తిగా పైకి నమస్కారం భంగిమలో తీసుకోవాలి. ఈ ఆసనం వల్ల మానసిక సమతుల్యత ఏర్పడి ఏకాగ్రత పెరుగుతుంది. పాద హస్తాసనం: నిటారుగా నిల్చొని, శరీరాన్ని ముందుకు వంచి, చేతులను పాదాలకు, తలను మోకాళ్లకు ఆనించాలి. దీనివల్ల నరాల వ్యవస్థ చురుకుగా మారి.. రక్త ప్రసరణ మెరుగవుతుంది. అర్ధ మత్స్యేంద్రాసన: మ్యాట్ పైన కూర్చొని, ఎడమ కాలుని కుడి తొడ పక్కగా తీసుకొచ్చి, నేల మీద ఉంచాలి. ఎడమ చేతిని ఎడమ మోకాలు నుంచి తీసుకొచ్చి, పాదం పట్టుకోవాలి. కుడి చేతిని నిటారుగా నేల మీద ఉంచాలి. ఈ ఆసనం వల్ల ఆక్సిజన్ లెవెల్స్ పెరిగి ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. సేతు బంధాసన: దీనిని బ్రిడ్జ్ పోజ్ అంటారు. ఇది కటి భాగం, గర్భాశయం, వెన్నుకి చాలా మంచిది. ఇది కటి కండరాలను బలోపేతం చేస్తుంది. పునరుత్పత్తి అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. మార్జాలాసనం: క్యాట్ -కౌ పోజ్ గా పిలిచే ఈ ఆసనం వెన్నెముక బలానికి, ఒత్తిడిని తగ్గించడంలోనూ సహాయపడుతుంది కటి కండరాలను ఫ్లెక్సిబుల్‌గా చేస్తుంది. బాలాసన: చైల్డ్ పోజ్ పెద్దలకు కూడా మేలు చేస్తుంది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి, విశ్రాంతికి సహాయపడుతుంది. ఈ ఆసనం వెన్నునొప్పిని తగ్గించి, మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. భుజంగాసన: కోబ్రా పోజ్ గా పిలిచే ఈ ఆసనం ఛాతీ, వెన్ను భాగాలను బలోపేతం చేస్తుంది. ఇది శ్వాసను మెరుగుపరుస్తుంది. శక్తిని పెంచుతుంది. త్రికోణాసన: ట్రయాంగిల్‌పోజ్ వల్ల పాదాలు, కాళ్ళు, చేతులు, వెన్నును బలోపేతం అవుతాయి. శరీరానికి సమతుల్యతను అందిస్తుంది. మాలాసన: దీనిని గార్లాండ్ పోజ్ అంటారు. రెండు కాళ్ళను వెడల్పుగా ఉంచి, మోకాళ్ళ వరకు వంగి, చేతులను నమస్కారం స్థితికి తీసుకురావాలి. ఈ ఆసనం సాధన చేయడం వల్ల రుతుక్రమమం, మలబద్ధకం సమస్యలు తగ్గుతాయి. తొడ కండరాల శక్తి పెరుగుతుంది. ఈ ఆసనాలను రోజూ సాధన చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరి శారీరక ఆరోగ్యం అభివృద్ధి అవుతుంది ఫలితంగా జీవన శైలిలో మంచి మార్పులు కలుగుతాయి.



# ఐపీవోల్లో ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీ, ఇతర కంపెనీలు




ఎన్‌బీఎఫ్‌సీ.. హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూకి రూ. 700%-%740 ధరల శ్రేణి ప్రకటించింది. ఈ నెల 25న ప్రారంభంకానున్న ఇష్యూ 27న ముగియనుంది. ఇష్యూలో భాగంగా రూ. 2,500 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేయనుంది. వీటికి జతగా మాతృ సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ. 10,000 కోట్ల విలువైన షేర్లను విక్రయానికి ఉంచనుంది. ఇష్యూ ద్వారా రూ. 12,500 కోట్లు సమకూర్చుకోవాలని ఆశిస్తోంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 24న షేర్లను కేటాయించనుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 20 షేర్లకు(ఒక లాట్) దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. ప్రస్తుతం హెచ్‌డీబీ ఫైనాన్షియల్‌లో ప్రయివేట్ రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 94.36 శాతం వాటా కలిగి ఉంది. అనుబంధ సంస్థ విలువను రూ. 61,400 కోట్లుగా బ్యాంక్ మదింపు చేసింది. కాగా.. ఈక్విటీ జారీ నిధులను టైర్%-%1 మూలధన పటిష్టతకు హెచ్‌డీబీ కేటాయించనుంది. తద్వారా బిజినెస్ వృద్ధికి వీలుగా రుణాల విడుదల తదితర భవిష్యత్ పెట్టుబడి అవసరాలకు వినియోగించనుంది. జులై 2న బీఎస్‌ఈ, ఎన్ఎస్‌ఈలలో లిస్ట్‌కావచ్చు.

సంభవ్ స్టీల్ ట్యూబ్స్

ఎలక్ట్రిక్ రెసిస్టెన్స్ వెల్డెడ్(ఈఆర్‌డబ్ల్యూ) స్టీల్ పైపుల తయారీ కంపెనీ సంభవ్ స్టీల్ ట్యూబ్స్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 25న ప్రారంభంకానుంది. 27న ముగియనున్న ఇష్యూకి రూ. 77%-%82 ధరల శ్రేణి ప్రకటించింది. ఇష్యూలో భాగంగా రూ. 440 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా ప్రమోటర్లు మరో రూ. 100 కోట్ల విలువైన షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. ఇష్యూ ద్వారా మొత్తం రూ. 540 కోట్లు సమకూర్చుకోవాలని ఆశిస్తోంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 24న షేర్లను కేటాయించనుంది. ఈక్విటీ జారీ నిధుల రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. దేశీయంగా ఈఆర్‌డబ్ల్యూ స్టీల్ పైపులు, స్ట్రక్చరల్ ట్యూబుల(హాలో సెక్షన్) తయారీలోని కీలక కంపెనీలలో ఒకటిగా సంభవ్ స్టీల్ నిలుస్తోంది.

ఐకాన్ ఫెసిలిటేటర్స్

చిన్న, మధ్యతరహా కంపెనీ(ఎస్ఎంఈ).. ఐకాన్ ఫెసిలిటేటర్స్ పబ్లిక్ ఇష్యూకి రూ. 85%-%91 ధరల శ్రేణి ప్రకటించింది. ఇష్యూ ఈ నెల 24న ప్రారంభమై 26న ముగియనుంది. ఐపీవోలో భాగంగా 21 లక్షల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. తద్వారా టెక్నికల్ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసులందించే కంపెనీ రూ. 19.1 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కంపెనీ లిస్ట్‌కానుంది. ఐపీవో నిధుల్లో రూ. 16 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు కేటాయించనుంది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది. ఎలక్ట్రికల్, క్యాప్టివ్ పవర్, బిల్డింగ్ మేనేజ్‌మెంట్‌తోపాటు వాటర్ ట్రీట్‌మెంట్ సర్వీసులు సమకూర్చుతోంది. అంతేకాకుండా ఫైర్ అండ్ సేఫ్టీ పరికరాలు, ఎలివేటర్లు, ఎస్కలేటర్ల నిర్వహణను సైతం చేపడుతోంది. 2025 మార్చి31కల్లా కంపెనీ 2,000 మందికిపైగా ఆయా విభాగాలలో నిపుణులైన ఉద్యోగులను కలిగి ఉంది.

# అదే జరిగితే పెట్రోల్, డీజిల్ రేట్లకు రెక్కలే!

ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో ముడిచమురు రేట్లు భగ్గుమన్నాయి. యుద్ధం మొదలైన గత శుక్రవారం నాడు (జూన్ 13న) ఒకే రోజున ఏకంగా 11 శాతం ఎగిసింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ రేటు ఎకాయెకిన 70.50 డాలర్ల నుంచి 78.50 డాలర్లకు పెరిగి, ఆరు నెలల గరిష్టానికి చేరింది. వారం రోజులుగా ఆ గరిష్ట స్థాయిలోనే తిరుగుతోంది. యుద్ధం ఇదే విధంగా కొనసాగి, చమురు రవాణాకు కీలకమైన హర్ముజ్ జలసంధి ని ఇరాన్ గానీ మూసివేస్తే ముడి చమురు రేట్లు 120%-%130 డాలర్ల వరకు కూడా ఎగిసే అవకాశం ఉందని అంచనాలు నెలకొన్నాయి. ఒకవేళ అదే జరిగితే, దేశీయంగా పెట్రోల్, డీజిల్ రేట్లకూ రెక్కలు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. భారతదేశం ఇరాన్ నుండి నేరుగా చమురు దిగుమతి చేసుకోకపోయినా, మధ్యప్రాచ్య స్థిరత్వం ప్రభావం భారతీయ మార్కెట్‌పై పడుతుంది. పర్షియన్ గల్ఫ్ ను గల్ఫ్ ఆఫ్ ఒమన్, అరేబియా సముద్రంతో కలుపుతూ హర్ముజ్ జలసంధి ప్రపంచంలోని అత్యంత కీలకమైన చమురు రవాణా కేంద్రాలలో ఒకటిగా ఉంది. ఇది ఇరాన్, ఒమన్ మధ్య ఇరుకైన జలమార్గం. పర్షియన్ గల్ఫ్ నుండి ముడి చమురు ఎగుమతుల్లో 85% కంటే ఎక్కువ దీని ద్వారా వెళుతుంది. 2024లో ఈ జలసంధి రోజుకు సగటున 20 మిలియన్ బ్యారెల్స్ ప్రవాహాన్ని చూసింది. ఇది ప్రపంచ పెట్రోలియం వినియోగంలో ఐదవ వంతు. ఇరాన్ ఈ జలసంధిని అడ్డుకోవడం గానీ, ఏదైనా అంతరాయం జరిగితే చమురు కొరత తీవ్రమై ధరల పెరుగుదలకు దారితీస్తుంది. భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు ఈ మార్గం గుండా వెళ్ళే చమురును అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అంతరాయాల వల్ల ఈ దేశాలు ఏదైనా ఎక్కువగా ప్రభావితం చేస్తుంది.




# పండంటి కాపురానికి పక్కా లెక్కలు, చిట్కాలు




ఇటీవలి కాలంలో వివాహ బంధం మూణ్ణాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్న సంఘటనలు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. రెండు మనసులు కలిసి కలకలం సంతోషంగా జీవించాల్సిన జంటలు పగలు ప్రతీకారాలతో రగిలిపోతున్నాయి. చివరికి ఒకర్నొకరు అంతం చేసుకుంటున్న ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. పెళ్లంటే నూరేళ్ల పంట అన్నట్టు దంపతులు హాయిగా, మేడ్ ఫర్ ఈచ్ అదర్ అన్నట్టుగా ఉండాలంటే ఏం చేయాలి? టిప్ ఆఫ్ ది డే లో భాగంగా అన్యోన్యమైన పండంటి కాపురానికి పాటించాల్సిన లెక్కలు, టిప్స్ తెలుసుకుందాం. ఏ బంధానికైనా విశ్వాసం, నమ్మకం బలమైన పునాదిగా ఉంటాయి. ఒకరి పట్ల ఒకరికి ప్రేమ, అనురాగం ఉన్నపుడు భార్యభర్తల బంధం కూడా నూరేళ్లు కొనసాగుతుంది. భార్యభర్తలంటే కలహాలు ఉండవని కాదు, బేధాభిప్రాయాలు ఉండవనీ కాదు. కానీ ఒకరి అభిప్రాయాల్ని ఒకరు గౌరవించుకోవాలి.ఒకరి పొరబాట్లను, తప్పులను అర్థం చేసుకోవాలి. నాదే పంతం, అన్నట్టుగా కాకుండా, సమయానికి తగు.. అన్నట్టు సర్దుకుపోవాలి. ఒక్కోసారి వెనక్కి తగ్గాలి. అవసరమైత రాజీ పడాలి. అదే అందమైన దాంపత్య జీవితానికున్న అర్థం పరమార్థం. మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా ఉండాలంటే కొన్ని చిట్కాలు

### పెళ్లికి ముందే అన్ని విషయాలు పరస్పరం చర్చించుకోవాలి.

ఇద్దరి మధ్య బంధానికి అంగీకారం ఉందా లేదా అనేదాన్ని పరస్పరం గట్టిగా నిర్ధారించుకోవాలి. అందమైన బంధానికి కమిట్‌మెంట్, కమ్యూనికేషన్ కీలకం. నిజాయితీకి పెద్ద పీట వేయాలి. ఉద్యోగం, ఆస్తులు, సంపాదన ఇలాంటి విషయాలో అబద్ధాలకు తావుండ కూడదు. పెళ్లి తరువాత ఇంటా బయటా పనుల్లో ఒకరికొకరు సహకరించుకోవాలి. బడ్జెట్, ఇంటి ఖర్చులు సహా అన్ని విషయాల్లో పరస్పరం చర్చించుకొని నిర్ణయాలు తీసుకోవాలి. తప్పు ఒప్పులకు సమానంగా బాధ్యత తీసుకోవాలి. ఒకళ్ల గురించి ఒకరు పట్టించుకోవాలి. ఒకరికొకరు అండగా ఉండాలి. ముఖ్యంగా అనారోగ్యం విషయాల్లో ఒకరికొకరు శ్రద్ధపెట్టాలి. 'నేను ఉన్నాను' అనే భరోసా ఇచ్చుకోవాలి ఎపుడూ సంసార సాగరంలో పడిపోకుండా అడపాదడపా, కనీసం పెళ్లి రోజులు, పుట్టిన రోజుల్లో అయినా ఇద్దరికీ నచ్చేలా కొంత సమయాన్ని గడపండి. ఇది జీవితంలో మరింత రీఛార్జ్ అవ్వడానికి ఉపయోగ పడుతుంది. ఇద్దరి మధ్య బంధం, ప్రేమ బలపడడానికి కూడా దోహదపడుతుంది. చివరికి ఏవైనా చిన్ని చిన్న మనస్పర్థలు వచ్చినా కూర్చుని చర్చించుకుంటే శ్రావణమేఘాల్లా ఇట్టే తొలగిపోతాయి. మనసులో పెట్టుకొంటే మరింత వేధిస్తాయి. నలుగురి ముందూ గొడవపడటం, ముఖ్యంగా పిల్లల ముందు వాగ్వాదానికి దిగడం అస్సలు చేయవద్దు. ఇది మీ జీవితంతోపాటు, పిల్లల జీవితాన్ని కూడా తీవ్రంగా